ప్రజాశక్తి

శనివారం 19 ఆగస్టు 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

యాప్‌ల ఒత్తిడి తగ్గించండి మహాప్రభో

ఆందోళనకు దిగిన సచివాలయ హెల్త్ సెక్రటరీలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : తమపై వివిధ రకాల యాప్‌ల పేరుతో పెరిగిన పని ఒత్తిడిని తగ్గించాలంటూ గ్రామ వార్డు సచివాలయం హెల్త్ సెక్రెటరీలు శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మహా ధర్నా నిర్వహించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నలుమూలల నుంచీ పెద్ద సంఖ్యలో వారు తరలివచ్చారు. వారినుద్దేశించి యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులు సిహెచ్.సత్యనారాయణ మాట్లాడారు. ఇతర శాఖల్లో లేని విధంగా వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సెక్రెటరీలు 47 రకాల యాప్‌లు, వాటికి సంబంధించి మరో 70 రకాల ఉప యాప్‌లు ఉపయోగిస్తున్నారని, వీటన్నింటితో పని చేయడం వల్ల వారు మానసిక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఈ యాప్‌లపై పని చేయడం వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సిబ్బంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ప్రతి ఆరోగ్య కేంద్రంలోనూ ఈ యాప్‌లు, ఇతర సాంకేతిక పనులు చేయడానికి డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్త్ సెక్రెటరీలను కేవలం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు



మహాధర్నాలో పాల్గొన్న హెల్త్ సెక్రటరీలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మణి

అందించేందుకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ హెల్త్ సెక్రెటరీలందరికీ ఎంపిహెచ్‌ఎ (ఎఫ్)లుగా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో మాత్రమే హెల్త్ సెక్రెటరీలు పనిచేసేలా చూడాలని కోరారు. యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కె.జగన్మోహన్‌రావు మాట్లాడుతూ హెల్త్ సెక్రెటరీలను పంచాయితీరాజ్, జివిఎంసి విభాగాల్లోనూ వివిధ పనులకు ఉపయోగిస్తున్నారని తెలిపారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2500 జనాభాకు ఒక హెల్త్ సెక్రెటరీ ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమంలో సంఘం నాయకులు రాము, కృష్ణ మోహన్, చిట్టిబాబు, గ్రామ వార్డు సచివాలయాల హెల్త్ సెక్రెటరీల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు దేవకి, రత్నం, పరమేశ్వరి, నిర్మల పాల్గొన్నారు. మహాధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, టిఎన్‌టియుసి నాయకులు శ్రీనివాసాచారి, ఎఎన్ఎంహెచ్‌వి యూనియన్ నాయకురాలు వెంకటలక్ష్మి తదితరులు మద్దతు తెలిపారు.

గ్లోబల్ మారిటైం సమ్మిట్‌కు సన్నాహాలు

23న విశాఖలో రోడ్‌షో

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో



కేంద్ర పోర్టులు, నౌకాయాన, జలరవాణా మంత్రిత్వ శాఖ, ఫిక్కి సంయుక్తంగా గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ - 2023 థర్డ్ ఎడిషన్‌ను నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అక్టోబర్ 17, 18, 19 తేదీల్లో ఢిల్లీలో భారీ ఎత్తున ఈ సమ్మిట్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగు తున్నాయి. అంతర్జాతీయ, రీజనల్ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడం ద్వారా భారత నౌకాయాన వాణిజ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడమే ఈ సమ్మిట్ ముఖ్యఉద్దేశం. భారత, అంతర్జాతీయ నౌకాయాన వ్యాపారులకు ఆ రంగంలో ఉన్న ఇబ్బందులు గురించి చర్చించడం, నూతన అవకాశాలను అవిష్కరించడం, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకట్టుకోవడం వంటి అంశాలను చర్చించేందుకు ఇది ఓ వేదిక కానుంది. గ్లోబల్ మారిటైం ఇండియా సమ్మిట్ 2023కు సన్నాహకంగా విశాఖపట్నం పోర్టు అథారిటీ ఈ నెల 23న విశాఖపట్నంలోని నోవాటెల్ వద్ద రోడ్ షో నిర్వహించనుంది. అందులో షిప్పింగ్ ఏజెంట్లు, వ్యాపారులు, పోర్టు భాగస్వాములు, పిపిపి ఆపరేటర్లు, మారిటైం బోర్డు సభ్యులు, పాల్గొంటారు. రోడ్ షోలో భాగంగా మారిటైం సెక్టార్‌లో ఉన్న విస్తారమైన అవకాశాలను వారు చర్చించనున్నారు. ఆనంతరం అక్టోబర్‌లో ఢిల్లీలో మూడు రోజుల పాటు జరగనున్న సమ్మిట్‌లో విశాఖపట్నం పోర్టు ఆధ్వర్యంలో వారంతా పాల్గొననున్నారు. ఢిల్లీలో జరిగే సమ్మిట్‌ను ప్రధాని మోడీ లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో మారిటైం రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పరిశ్రమల నిర్వాహకులు, నిపుణులు పాల్గొంటారు. ఈ సమ్మిట్‌లో విశాఖపట్నం పోర్టులో జరుగుతున్న అభివృద్ధి పనులు, భావిష్యత్తు ప్రణాళికలు, పోర్టు ప్రత్యేకతలు, పెట్టుబడుల అవకాశాలు, వ్యాపార అవకాశాలు వంటి అంశాలను వివరించేలా విశాఖపట్నం పోర్టు స్టాల్‌ను ఏర్పాటు చేయనుంది.

ఎపిఇఆర్‌సి క్యాంపు కార్యాలయం ప్రారంభం

వార్త 2లో..

యాత్రల పేరిట ప్రజాధనం వృథా తగదు

వార్త 2లో..

శాఖల సమన్వయం కీలకం

వార్త 2లో..

కోస్టల్ రైడర్స్ విజయం

ప్రజాశక్తి - పిఎం.పాలెం : ఎసిఎ-విడిసిఎ క్రికెట్ స్టేడియంలో ఆంధ్రా ప్రీమియర్ లీగ్ (ఎపిఎల్) సీజన్ - 2 మ్యాచ్‌లు ఉత్సాహంగా సాగుతున్నాయి. శుక్రవారం వైజాగ్ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కోస్టల్ రైడర్స్ జట్టు విజయం సాధించింది. వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం.. ఈ మ్యాచ్‌ను 8 ఓవర్లకు కుదించారు. తొలుత టాస్ గెలిచి కోస్టల్ రైడర్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కి దిగిన వైజాగ్ వారియర్స్ బ్యాట్స్‌మ్యాన్లు 8 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 80 పరుగులు సాధించారు. ఓపెనర్‌గా మైదానంలో దిగిన కెప్టెన్ అశ్విన్ హెబ్బర్ 26 బంతుల్లో 3 సిక్స్‌లు, 3 ఫోర్లతో 51 పరుగులు చేసి రాణించాడు. ఈ క్రమంలో వర్షం పడింది. డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం.. ఆరు ఓవర్లలో 65 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. కోస్టల్ రైడర్స్ 4.5 ఓవర్లకే ఐదు వికెట్లు కోల్పోయి ఆ లక్ష్యాన్ని అందుకుంది. ఆ జట్టు కెప్టెన్ ఎస్‌కె రషీద్ కేవలం ఆరు పరుగులకే అవుటై నిరుత్సాహపరిచాడు. మిడిల్ ఆర్డర్‌లో దిగిన లేఖాజ్ రెడ్డి 10 బంతుల్లో 3 సిక్స్‌లు, 2 ఫోర్లతో 30 పరుగులు చేసి నాట్ అవుట్‌గా నిలిచి జట్టుకు విజయాన్ని అందించాడు. అత్యధిక పరుగులు చేసిన వైజాగ్ వారియర్స్ జట్టు కెప్టెన్ అశ్విన్ హెబ్బర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందుకుంటున్న అశ్విన్

పలు రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లో భద్రతా పనుల కారణంగా ఈ నెల 21 నుండి 22 వరకు 17267 కాకినాడ-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 17268 విశాఖపట్నం-కాకినాడ ప్యాసింజర్ ప్రత్యేక రైలు, 07466 రాజమండ్రి-విశాఖపట్నం ప్యాసింజర్, 07467 విశాఖపట్నం - రాజమండ్రి ప్యాసింజర్ స్పెషల్ రైళ్లను రద్దు చేశారు. మరోవైపు 22643 ఎర్నాకులం-పాట్నా ఎక్స్‌ప్రెస్‌ను 21, 22 తేదీల్లోనూ, 12509 ఎస్‌విఎం బెంగళూరు - గౌహతి ఎక్స్‌ప్రెస్‌లను 23, 24, 25 తేదీల్లోనూ, 12515 కోయంబత్తూరు-సిల్చార్ ఎక్స్‌ప్రెస్‌ను 27న దారి మళ్లించారు. ఇవి సాధారణ రూట్ నిడదవోలు-ఏలూరు-విజయవాడ మార్గం లో కాకుండా మళ్లించిన మార్గం నిడదవోలు-భీమవరం టౌన్-గుడివాడ-విజయవాడ మీదుగా నడుస్తాయని రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.

అగనంపూడి టోల్‌గేట్ సమస్యపై

21న సిపిఎం భారీ ధర్నా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : తక్షణం అగనంపూడి టోల్‌గేట్‌ను తొలగించాలని కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ ఈ నెల 21వ తేదీ ఉదయం 6.30 గంటల నుంచి సిపిఎం ఆధ్వర్యాన ఆ టోల్ గేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించనున్నట్టు ఆ పార్టీ 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తెలిపారు. శుక్రవారం ఉదయం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా చట్టవిరుద్ధంగా అగనంపూడి టోల్‌గేట్ కొనసాగుతోందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టోల్ గేట్లు ఉండకూడదనే నిబంధనలను కూడా ధిక్కరిస్తూ వస్తోందన్నారు. 1998 నుంచి అగనంపూడి వద్ద టోల్ గేట్ పెట్టి ఫీజులు వసూలు చేయడం ప్రారంభించారని తెలిపారు. అనకాపల్లి నుంచి ఆనందపురం వరకు నాలుగు వరుసల రోడ్డు వేసినందుకు టోల్ గేట్ ఏర్పాటు చేసినట్లు ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి రూ.63 కోట్లు అప్పు తీసుకొచ్చి 40 కిలోమీటర్ల పొడవు రోడ్డు వేసి డబ్ల్యుబి సంస్కరణల్లో భాగంగా టోల్ ఫీజును అమలు చేస్తోందన్నారు. నాటి నుంచి నేషనల్ హైవే అథారిటీ టోల్ గేట్



మీడియాతో మాట్లాడుతున్న గంగారావు

మొదటి పేజీ తరువాయి..

21న సిపిఎం భారీ ధర్నా

నిర్వహిస్తూ ఫీజులు వసూలు చేస్తోందన్నారు. ప్రభుత్వం పెట్టిన ఖర్చు మొదటి ఐదేళ్లలోనే వచ్చేసిందని, అయినా డబ్బును రుచిమరిగిన ప్రభుత్వాలు అక్రమంగా దీనిని కొనసాగిస్తూ వస్తున్నాయన్నారు. ఇప్పటి వరకూ టోల్‌గేటు తొలగింపునకు జరిగిన ఆందోళనలు, కోర్టు కేసుల వివరాలను గంగారావు వెల్లడించారు. ఆఖరికి గాజువాక బార్ అసోసియేషన్ హైకోర్టులో పబ్లిక్ ఇంటరెలిటిగేషన్ (పిల్) కేసు 2017లో వేసిందని, 2019 జనవరి 29న టోల్‌గేట్‌ను తొలగించాలని తీర్పు వచ్చిందని గుర్తుచేశారు. ఫలితంగా నాలుగు నెలలు టోల్ గేట్ ఫీజు వసూలు చేయలేదన్నారు. ఈలోపు కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రతో హైకోర్టు తీర్పుపై స్టే వేశారన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నేషనల్ హైవే అథారిటీ సుప్రీంకోర్టులో కేసు వేస్తుందని తెలిసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం దానిని అడ్డుకోవడానికి ఎలాంటి ప్రయత్నమూ చేయలేదన్నారు. ఫలితంగా హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టులో స్టే తెచ్చుకొని కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్‌ను నడుపుతోందని తెలిపారు. ఆనందపురం - సబ్బవరం - అనకాపల్లి వైపు ఆరు వరుసల జాతీయ రహదారి - 16 నిర్మాణం పూర్తయిన వెంటనే టోల్‌గేట్‌ను తొలగిస్తామని సుప్రీంకోర్టులో నేషనల్ హైవే అథారిటీ హామీ ఇచ్చిందని, గతేడాది నుంచి ఆనందపురం వద్ద చుక్కవానిపాలెం, అనకాపల్లి దగ్గర మర్రిపాలెం వద్ద రెండు టోల్ గేట్లు ప్రారంభమయ్యాయని, అయినప్పటికీ అగనంపూడి టోల్ గేటును మాత్రం తొలగించకుండా బిజెపి ప్రభుత్వం దారిదోపిడీ చేస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో టోల్‌గేట్ తొలగింపు విషయమై ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని, మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రజలను గంగారావు కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.కృష్ణారావు పాల్గొన్నారు.

శాఖల సమన్వయం కీలకం

జువెనైల్ కేర్ 'వర్క్‌షాప్'లో న్యాయ మేధావుల అభిప్రాయం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, లీగర్ రిపోర్టర్

5-18 సంవత్సరాలలోపుగల పిల్లలపై పడుతున్న వివిధ రకాల ప్రభావాలను, వారి ఆలోచనల్లో వస్తున్న మార్పులను తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎంవి.శేషమ్మ వెల్లడించారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా న్యాయ సేవా సదన్‌లో లీగల్ సర్వీసెస్ అథారిటీ (డిఎల్ఎస్ఎ) సమావేశం జరిగింది. మంచి ప్రవర్తన, సామాజిక బాధ్యత వారిలో అలవడేలా ఈ వయసులో ఉన్న పిల్లలను తీర్చిదిద్దడానికి అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం అత్యంత కీలకమైనదని పోలీస్, విద్యాశాఖ, కార్మిక, సాంఘిక సంక్షేమం, న్యాయవిభాగం ఇలా సమన్వయం చేసుకుని సవాళ్లన్నిటినీ అధిగమించగలిగితేనే పిల్లలు చెడుమార్గం పట్టకుండా నియంత్రించవచ్చని జడ్జి తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ మాట్లాడుతూ తమ స్కూళ్లలో ఉండే స్టూడెంట్ సమాచారం వల్ల వాలంటీర్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల ద్వారా ఎక్కడ ఏం జరిగినా ? ఏ స్టూడెంట్ సమాచారమైనా కొనుక్కోగల్గుతున్నామని వివరించారు. పాఠశాలల్లో చదవని పిల్లలు ఎందుకు చదవలేకపోతున్నారో వారి అలవాట్లను టీచర్లు గుర్తించగలగాలన్నారు. పిల్లల్లో అవేర్‌నెస్ అనేది నివాస ప్రాంతాల్లో ఉండే పెద్దల బాధ్యత అని కొంతమంది వెల్లడించగా, కొంతమంది స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మార్పు రాని పరిస్థితులు సమాజంలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇంగ్లీషులో సలహాలు, సమాధానాలు

ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రముఖ సైకాలజిస్టు, జువెలైన్ జడ్జి హిమబిందు చాలా విషయాలపై అక్కడకు హాజరైన అన్ని తరగతులను అవగాహన కలిగించడానికి ప్రయత్నించారు. విద్యార్థుల వల్ల సమాజం ఎదుర్కొనే సవాళ్లపైనా పలు ఆసక్తికర సమాధానాలు వెల్లడించినప్పటికీ ఆమె అధికంగా ఇంగ్లీషులో మాట్లాడినందున పోలీస్ డిపార్టుమెంట్ నుంచి వచ్చిన కొంతమంది కానిస్టేబుల్స్, స్టేక్ హోల్డర్స్‌గా హాజరైన దిగువ శ్రేణి ఉద్యోగులకు అర్థం కాక ఇబ్బంది పడ్డారు.

200 సెల్ ఫోన్లు స్వాధీనం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ నగర సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల కాలంలో చోరీకి గురైన 200 మొబైల్ ఫోన్లను సిసిఎస్ క్రైమ్ పోలీసులు పట్టుకున్నారని నగర పోలీస్ కమిషనర్ సిఎం త్రివిక్రమ్ వర్మ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాట్-బాట్ వెబ్ పోర్టల్ ఈ ఫోన్లను కనుగొనడంలో ఎంతో సాయపడిందని తెలిపారు. గడిచిన మూడు నెలల కాలంలో సుమారు రూ.40 లక్షలు విలువచేసే 200 మొబైల్ ఫోన్లను కనుగొన్నామని చెప్పారు. స్వాధీనం చేసుకున్న వాటిని బాధితులకు అందజేస్తామన్నారు.

నూతన రోడ్డు రవాణా భద్రతా చట్టంతో

డ్రైవర్లకు ఉరితాడు



మాట్లాడుతున్న కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రవాణా భద్రతా చట్టం డ్రైవర్లకు ఉరితాడుగా మారిందని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అన్నారు. విశాఖ మోటారు ట్రాన్సుపోర్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా మహాసభ జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో శుక్రవారం డి.అప్పలరాజు అధ్యక్షతన జరిగింది. 10 రంగాల నుంచి 80 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. ఈ మహాసభను ఉద్దేశించి కుమార్ మాట్లాడుతూ రవాణా రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ కార్పొరేటు సంస్థలకు అప్పగిస్తున్నాయన్నారు. నూతన రవాణా భద్రతా చట్టం వల్ల చిన్న చిన్న యజమానులు, ఒకటి, రెండు కార్లు వున్నవారు తీవ్రంగా దెబ్బతింటారన్నారు. డ్రైవర్లుగా పనిచేస్తున్నవారికి వృత్తి, ఉపాధి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విదేశీ కార్పొరేట్ సంస్థలను వ్యతిరేకించాలని, చిన్న చిన్న యజమానులకు రక్షణ కల్పించాలని, డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు బి.జగన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్‌పోర్టు కార్మికులందరినీ ఐక్యం చేసి అక్టోబరు 5న చలో విజయవాడ కార్యక్రమం చేపడతామన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బి.జగన్, అధ్యక్షులుగా కె.శివ జగ్గఅప్పారావు, ఉపాధ్యక్షులుగా డి.అప్పలరాజు, కె.పోలినాయుడు, సిహెచ్.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా జి.అప్పలరాజు, సహాయ కార్యదర్శులుగా ఆర్.చంద్రరావు, సిహెచ్.బాలరాజు, కోశాధికారిగా డి.లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు.

ఎపిఇఆర్‌సి క్యాంపు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) క్యాంపు కార్యాలయాన్ని విశాఖపట్నంలోని ఎపిఇపిడిసిఎల్ ప్రధాన కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎపిఇఆర్‌సి ఛైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎపిఇఆర్‌సి సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి.వెంకట్రామరెడ్డి, ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డి పృధ్వీతేజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండేందుకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. ఇకపై కమిషన్‌కు సంబంధించిన విచారణలతో పాటు వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకొనేందుకు అవసరమైన సమావేశాలు కూడా ఈ క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఎపి ట్రాన్స్‌కో, ఎపి డిస్కమ్స్ సమర్పించిన రిసోర్స్, ఇన్వెస్ట్మెంట్ ప్లాన్‌కు సంబందించిన 5వ, 6వ కంట్రోల్ పీరియడ్‌పై ఎపిఇఆర్‌సి శనివారం ఉదయం ఈ క్యాంపు కార్యాలయంలోనే విచారణ కార్యక్రమాన్ని నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇపిడిసిఎల్ డైరెక్టర్లు డి.చంద్రం, బి.రమేష్ ప్రసాద్, ఎవివి.సూర్యప్రతాప్, సిజిఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ బి.సత్యనారాయణ, సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రసన్నకుమార్, సిజిఎంలు వి.విజయలలిత, డి.సుమన్ కల్యాణి, అచ్చి రవికుమార్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ పార్వతీపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్య సముఖమునకు
O.S.9/20

Between :
జల్లు విశ్వేశ్వరరావు వగైరాలు ....వాదులు
And
రెడ్డి శ్రీనివాసరావు వగైరాలు ......ప్రతివాదులు
To

5వ ప్రతివాది : కోడిదాసు ఉమాకాంత్ తండ్రి లేటు సూర్యనారాయణ వయస్సు 59 సం॥ ఇంటి నెంబరు.48-6-16/2, శ్రీరాములు నాయుడు వీధి, శ్రీనగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

6వ ప్రతివాది: కోడి దాసు రమాకాంత్ తండ్రి లేటు సూర్యనారాయణ వయస్సు 55 సం॥ ఇంటి నంబరు 13-5-59 కూరెళ్ల వారి వీధి, కొత్తపేట, విజయనగరం.

7వ ప్రతివాది: కోడి దాసు ఆనంద పరదేశి బాబు తండ్రి లేటు సూర్యనారాయణ వయస్సు 54సం॥, ఇంటి నెంబరు 31-30-28/13, పెన్ట్ హౌస్, సాయి పూసర్ల ఎంక్లేవ్ లీలా మహల్ దరి, నారాయణ వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.

8వ ప్రతివాది: శ్రీమతి మాదాబత్తుల భారతీదేవి భర్త లేటు రామ జోగి వయస్సు 65 సం॥ ఇంటి నంబరు 31-30-28/13, పెంట్ హౌస్, సాయి పూసర్ల ఎంక్లేవ్ లీలా మహల్ నారాయణ వీధి డాబా గార్డెన్స్ విశాఖపట్నం

పైన ఉదహరించిన వాదులు మీ పైని డిక్లరేషన్ మరియు ఇన్ జంకషన్ వగైరాలు కోరుతూ పై దావాను దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల **2023 సంవత్సరం ఆగస్టు నెల 25వ తేదీన ఉదయం గం:10-30 నిమిషములకు** ఖుద్దున గాని వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై శ్రీ కోర్టు వారితో మనవి చేసుకోవలసినది, లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని ఇందుమూలంగా తెలియజేయడమైనది

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
పి. రాజేశ్వరరావు
వాదులు తరపున న్యాయవాది
పార్వతీపురం

అధ్యయన యాత్రల పేరిట

ప్రజాధనం వృథా తగదు

జివిఎంసి బృందం తలపెట్టిన యాత్రపై అసమ్మతి తెలిపిన సిపిఎం కార్పొరేటర్ గంగారావు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3 నుంచి 10వ తేదీ వరకు అమృత్‌సర్, శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో జరిగే కార్పొరేటర్ల అధ్యయన యాత్రకు తాను అసమ్మతి తెలియజేస్తున్నానని సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారికి వినతి పత్రం అందించారు. ఈ యాత్రను తాను బహిష్కరిస్తున్నానని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసే యాత్రగా తాను దీన్ని భావిస్తున్నానని తెలిపారు. ప్రజలు కూడా దీనిని కార్పొరేటర్ల విహారయాత్రగా భావిస్తున్నారన్నారు. స్టీల్‌ప్లాంట్ టౌన్ షిప్‌నకు సంబంధించిన 78వ వార్డు ప్రజానీకం ఏ ఒక్కరూ ఇటువంటి విహారయాత్రలను ఆమోదించరని తెలియజేశారు. ప్రజలపై అస్తి పన్ను భారం, చెత్తపై యూజర్ ఛార్జీలు మోపి ఆ సొమ్ముతో అధ్యయన యాత్రల పేర విహార యాత్రలు చేయటం భావ్యం కాదని పేర్కొన్నారు ప్రతిపాదించిన ఎనిమిది రోజుల యాత్రలో కేవలం రెండు పూటలు మాత్రమే సమావేశాలు ఉన్నాయన్నారు.

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE (FTC) AT ANAKAPALLE
I.A. 88 / 2022 in O.S. 9 of 98

Between:
K.Atchayyanaidu (died) and others ... Petitioners / Plaintiffs
And:
K.Suryanarayana (died) and others ... Respondents / Defendants
To:
R-47: Rani Bharathi, W/o. Venkata Koteswararao, aged about 36 years, C/o. Kundarapu China Thalli, R/o. D.No. 3-83, Pentayyanagar, Back Side of ZPH School, New Gajuwaka.

I.A. NOTICE

The Petitioners/Plaintiffs filed the above petition for passing of final decree in terms of the preliminary decree for partition and for other reliefs and the above petition stands posted to Dt. 29-08-2023 for your appearanace. Hence you are hereby directed to appear either personally or through your counsel on that day and time before the above court and submit your objections if any, and if you fail to appear on or before **10-30 A.M. on Dt. 29-08-2023** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM
Advocate, Anakapalle
Cell : 94400 25466
Anakapalle
Dt. 18-8-23

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE (FTC) AT ANAKAPALLE
I.A. 115/22 in I.A. 88 / 2022 in O.S. 9 of 98

Between:
K.Atchayyanaidu (died) and others ... Petitioners / Plaintiffs
And:
K.Suryanarayana (died) and others ... Respondents / Defendants
To:
R-83: Kundrapu Swarna, W/o. Late Apparao, Hindu, aged 45 years D.No. 3-83, Pentayyanagar, Back Side of ZPH School, New Gajuwaka.
R-84: Kundrapu Srikantha W/o. Late Apparao, Hindu, aged 22 years, - Rest Do-
R-85: Kundrapu Varshitha D/o. Late Apparao, Hindu, aged 19 years, - Rest Do-

I.A. NOTICE

The Petitioners/Plaintiffs filed the above petition for adding you as parties to the above final decree proceedings and the above petition stands posted to Dt. 29-08-2023 for your appearanace. Hence you are hereby directed to appear either personally or through your counsel on that day and time before the above court and submit your objections if any, and if you fail to appear on or before **10-30 A.M. on Dt. 29-08-2023** the matter will be proceeded in your absence.

P.A.NARASIMHAM
Advocate, Anakapalle
Cell : 94400 25466
Anakapalle
Dt. 18-8-23

IN THE HONOURABLE COURT OF II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No.1074/2020

Between:
Alluri Bharathi ... Plaintiff
And:
Kothapalli Gangaraju
Kothapalli Venkatapathi Raju
Kothapalli Priyanka ... Defendants
To:
D-1: Kothapalli Ganga raju S/o. Late Seetharama raju, Hindu, aged about 58 years Residing at Door No:6-19-1/2, East Point Colony, ChinnaWaltair, Visakhapatnam-530017.
D-2: Kothapalli Venkatapathi Raju S/o. Ganga Raju,Hindu, aged about 33 years Residing at Door No:6-19-1/2, East Point Colony, ChinnaWaltair, Visakhapatnam-530017.
D-3: Kothapalli Priyanka D/o. Ganga Raju,Hindu, aged about 34 years Residing at Door No:6-19-1/2, East Point Colony, ChinnaWaltair, Visakhapatnam-530017.

Please take the Notice that the above named petitioner/plaintiff has Instituted the Above case against you in the above suit and the same stands posted to **25-09-2023** for Your appearance,on that day at **10.30 A.M.** You should appear before the aforesaid Honourable Court either in person or through an Advocate without fail,else the matter will be determined in Your absence,ex-parte.

ALLURI BHARATHI
Petitioner / Plaintiff
D.No. 9-3-22/1,Pithapuram Colony, Visakhapatnam-530003.
Cell: 9603591809

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1968/2022

Between:
CANARA BANK, China Waltair Branch, Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And:
Sri T. Bharath Reddy and another ...Defendants

SUMMONS

To, **Defendant No.2:**
Sri Ch. Madhu Babu, S/o. Ch. Pydi Raju, R/at, D.No.8-39-7, China Waltair, Visakhapatnam.

Please take notice that the above named Plaintiff has instituted the above suit against you for recovery of suit amount with subsequent interest and costs and other reliefs and the suit stands posted to **11-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **11-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
Y.N. RAO, Advocate,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE cum M.A.C.T: AT: VISAKHAPATNAM
M.V.O.P.No. 906/2022

Between:
Sri S. Rambabu ...Petitioner
And:
Gullipalli Sudheer Kumar & others ...Respondents

NOTICE

To,
R-1: Gullipalli Sudheer Kumar, S/o.Gowri Sankara Rao, Hindu, aged about 28 years, R/at D.No.5-4-318/1, Pedajalari Peta, Main Road, Visakhapatnam-530017. (Driver of the Vehicle No. AP 31 DT 5405)
R-2: Smt.G. Seethamma, W/o.Gowri Sankara Rao, Hindu, aged about 48 years, Rest-do- (Owner of the Vehicle No. AP 31 DT 5405)

Please take notice that the above named petitioner herein has filed the above M.V.O.P. against you and other respondents claiming compensation of **Rs.5,28,328/-** and the matter stands posted to **28-08-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **28-08-2023** at **10:30 A.M.** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
G. SATYANARAYANA
Advocate, Visakhapatnam



అదానీ పోర్టు వాహనాల కాలుష్యంతో ప్రజల బేజారు...

- నిత్యం వందల సంఖ్యలో భారీ లారీల రాకపోకలతో ఇక్కట్లు
- కనీస నిబంధనలు జాగ్రత్తలు పాటించని వాహనదారులు
- దుమ్ము, ధూళి కాలుష్యంతో అనునిత్యం ప్రజల అవస్థలు

ప్రజాశక్తి -గాజువాక : ఆదాని గంగవరం పోర్టు వాహనాల నుంచి వెలువడుతున్న కాలుష్యంతో ప్రజలు, వాహనదారుల బేజారైపోతున్నారు. గాజువాక జగ్గు జంక్షన్ నుంచి స్వతంత్ర్యనగర్‌కు వెళ్లే రహదారి నిండా శబ్ధ, వాయు కాలుష్యంతో నిండి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. రేయింబవళ్లు తేడాలేకుండా కనీస భద్రత, కాలుష్యనియంత్రణ చర్యలు చేపట్టకుండా, దూసుకు పోతున్న అదానీ పోర్టుకు చెందిన భారీ వాహనాలతో తరచూ ప్రమాదాలు జరుగుతూ పలువురు ప్రాణాలు కోల్పోవడంతోపాటు అనేకమంది క్షతగాత్రులైన ఘటనలను చోటుచేసుకున్నాయి. జూన్‌నెలలో రెండు వాహనాలు ఢీకొనడంతో ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఒకపుడు కేవలం రాత్రి వేళల్లోనే తిరిగే పోర్టుకు రాకపోకలు సాగించే భారీ వాహనాలు ఇపుడు 24గంటలూ అదేపనిగా దూసుకుపోతున్నాయి.

గంగవరం పోర్టు నుంచి జిప్సం, ఇతర ముడిసరుకులతో రాకపోకలు సాగించే భారీవాహనాలు, వాహనాల్లోని ముడిసరుకు ఎగిరిపోకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలన్న కనీస జాగ్రత్తను గాలికొదిలేయడంతో, ప్రయాణ సమయంలో లారీల్లోని ముడిసరుకు ఎగిరి, వెనకన వచ్చే వాహనదారుల కళ్లల్లో పడడంతో ప్రమాదాలు జరిగేపరిస్థితి ఉంది. అంతేకాక వాహనాల నుంచి గాల్లో ఎగిరే దుమ్ముదూళితో రోడ్డుపొడుగునా ఉన్న స్వతంత్రనగర్, కర్ణవానిపాలెం, అరుణోదయ కాలనీ, సుందరయ్య కాలనీ, భరత్ నగర్, శ్రీనగర్, జగ్గు సెంటర్ తదితర 14 గ్రామాలు కాలుష్య కారకంగా మారిపోతున్నాయి. ఇళ్లన్నీ జిప్సం దూళితో నిండి రంగుమారిపోయి, ఎంత కడిగినా వదలని పరిస్థితి ఉంది. దుమ్ముదూళితో నిండిన వాతావరణంతో పలువురు శ్వాసకోశ. చర్మ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. ఇక ఇళ్లల్లోని ఆహారపదార్థాలపై మూతలు పెట్టినప్పటికీ, వాటిపైనా నల్లటి దూళి చేరి పాడౌతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

ఆదానీ గంగవరం పోర్టు వాహనాల కాలుష్యం దెబ్బకు స్థానికంగా సొంతిళ్లు ఉన్నవారు సైతం వాటిని తక్కువ డబ్బులకు అద్దెకిచ్చి, ఇతర ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువ అద్దెఇళ్లకు వెళ్లిపోతున్నారంటే, వాహన కాలుష్యం ప్రజలను ఎంతగా ఇబ్బందులకు గురిచేస్తుందో ఇట్టే అర్ధమౌతోంది. ఉదయం, సాంయత్రం వేళల్లో చదువుకు వెళ్లే విద్యార్థులు, పనులకు వెళ్లే ఉద్యోగులు, కూలీలు పడే ఇక్కట్లు అన్నీఇన్నీకాదు.



గంగవరం పోర్టు నుంచి వస్తున్న భారీ వాహనం

ఇరుకు రోడ్డుతో మరిన్ని ఇక్కట్లు

అదానీ గంగవరం పోర్టు వాహనాలు తిరిగే ఈ రహదారి ఆర్‌అండ్‌బి పరిధిలోకి వస్తుంది. ప్రజల అవసరాలకు తగ్గట్టుగా దీన్ని 20 అడుగుల వెడల్పుతో నిర్మించారు. పోర్టుకు వచ్చిపోయే వాహనాల రాకపోకలు సాగించాలంటే ఒక్కోవైపున రోడ్డు వెడల్పు కనీసం 50అడుగులైనా ఉండాలి. అలా రోడ్డువిస్తరణ కూడా చేపట్టడం లేదు. అంతేకాక ఈ రోడ్డుతో గంగవరం పోర్టుకు ఎటువంటి సంబంధమూ లేదు. అయినా పోర్టు వాహనాలే నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు సాగిస్తూనే ఉన్నాయి. భారీ వాహనాల దెబ్బకు ఇటీవల ఏప్రిల్ నెలలో పునర్నిర్మించిన రోడ్డు అపుడే ఛిద్రమైపోయింది. అలాగని గంగవరం పోర్టు యాజమాన్యం రోడ్డు నిర్వహణ, మరమ్మతులకు పైసా విదిలించిన పరిస్థితి లేదు. ఇపపటికైనా సంబంధిత అధికారులు స్పందించి, గంగవరం పోర్టుకు వెళ్లే వాహనాలను ఈ మార్గంలో పూర్తిగా నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు. లేకుంటే మరో ఉద్యమం తప్పదని హెచ్చరిస్తున్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

ప్రజాశక్తి- సీతమ్మధార: రాగమాలిక సాంస్కృతిక సంస్థ 157వ మాసపు గీతమాలిక, 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పౌర గ్రంథాలయంలో నిర్వహించిన సంగీత విభావరి ప్రేక్షకులను విశేషంగా అలరించింది. కళారంగ ప్రముఖులు సన్ మూర్తి, భయ్యా శ్రీనివాస్, వెంకటేష్ పల్లా, కెవి.సత్యనారాయణ, మహమ్మద్ ఖాన్, ఇందిరా సాహిని తదితరులు జ్యోతి ప్రజ్వలనతో సంగీత విభావరిని ప్రారంభించారు. రాగమాలిక బృందం సభ్యులు మీనా కుమారి, ఆదిలక్ష్మి, ఇందిరా సాహిని, శైలజ, శ్వేత, సుబ్బారావు, పార్థసారథి, భరద్వాజ్, రాజు, చింతపల్లి సత్యనారాయణ, ఆనందరావు శ్రీకాంత్, బొమ్మిడి సత్యనారాయణ తదితరులు అలనాటి మేటి సినీ గీతాలు ఆలపించారు. ఇటీవల పరమపదించిన ప్రజాగాయకులు గద్దర్‌కు 'బండి ఎనక బండి కట్టి' అనే పాటతో ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో చింత ప్రభాకర్,వెంకటేష్, గడ్డం ప్రసాద్ పాల్గొని, కళాకారులను అభినందించారు.

మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

ప్రజాశక్తి -గాజువాక : మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తెరగాలని 65వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు అన్నారు. ఇంటి పరిసరాలతో పాటు ఆలయాలు, మసీదులు, చర్చిల ప్రాంగణాల్లో విరివిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. శుక్రవారం వార్డులోని అశోక్ నగర్ రోడ్డు నంబర్-7లో నూకాంబిక అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ నరసింహ పాత్రుడు,అనురాధ దంపతులు మొక్కలు నాటారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బసా వెంకటస్వామి రెడ్డి, ఎంవివిపి ఆచారి, రుక్కల శ్రీనివాస్ ,రెడ్డిపల్లి ఆనంద్‌కుమార్, కృష్ణమూర్తి, నాగరాజు, కామేష్, వీరబాబు, చంటి, ఎస్ శ్రీను, గగనం కాశీ విశ్వేశ్వరరావు, శంకర రెడ్డి, ఆర్మీ సతీశ్ పాల్గొన్నారు.

మార్గదర్శిలో సిఐడి తనిఖీలు

ప్రజాశక్తి-సీతమ్మధార: సీతంపేటలోని మార్గదర్శి చిట్ ఫండ్స్‌లో గురువారం రాత్రి నుంచి సిఐడి అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రికార్డుల పరిశీలన చేపట్టిన సిఐడి, కొన్ని కీలకమైన డాక్యుమెంట్లను స్వాధీనం పరుచుకున్నట్లు తెలుస్తుంది.ఈ సందర్భంగా మీడియాను లోపలికి అనుమతించలేదు.

పిహెచ్‌సిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

ప్రజాశక్తి -ఆనందపురం : డిఎంహెచ్ఒ ఆదేశాల మేరకు స్థానిక పిహెచ్‌సిలో శుక్రవారం ఐదుగురికి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేశారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎం.గంగునాయుడు ఆధ్వర్యంలో సింహాచలం గ్రామీణ ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ సబీనా భాను వచ్చి ఆపరేషన్లు నిర్వహించారు. ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బి.ఉమావతి పర్యవేక్షణలో ఆపరేషన్లు చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ గంగునాయుడు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ పి. సాంబమూర్తి, పిహెచ్ఎన్ టి కృష్ణవేణి, హెల్త్ సూపర్‌వైజర్ డి.పార్వతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సర్వేపై సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఓటర్ల జాబితా సమగ్ర సర్వేలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆర్‌డిఒ, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి ఎస్.భాస్కరరెడ్డి సూచించారు. శుక్రవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఇప్పటివరకు ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా బిఎల్‌ఒలు ఇంటింటా చేపట్టిన సర్వే వివరాలను వెల్లడించారు. ఓటర్ల జాబితా సర్వేలో బాగా వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి పెట్టాల్సి ఉందని, దీనికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు.

అవసరమైన చోట అదనపు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు సుముఖంగా ఉన్నట్లు వెల్లడించారు. తహసీల్దార్ కోరాడ వేణుగోపాల్, ఎన్నికల డిటి జె భాస్కరరావు పలు అంశాలపై మాట్లాడారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు అల్లిపిల్లి నరసింగరావు (వైసిపి), గంటా నూకరాజు, కొక్కొరి అప్పన్న (టిడిపి), కె రామానాయుడు (బిజెపి), కె రాంబాబు (సిపిఐ) కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బ్యాగ్ జిల్లా అధ్యక్షునిగా కొట్యాడ

ప్రజాశక్తి- ఆనందపురం: బ్రాయిలర్ ఇండస్ట్రియల్ వెల్ఫేర్ అసోసియేషన్ (బ్యాగ్) విశాఖ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఆనందపురం పంచాయతీకి చెందిన కొట్టాడ శ్రీనివాసరావును ఎన్నుకున్నారు. శుక్రవారం పెద్దిపాలెం కింగ్స్ ఫంక్షన్ హాల్‌లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పౌల్ట్రీ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

బ్యాగ్ నూతన కార్యవర్గం

బ్యాగ్ నూతన కార్యవర్గంలో జిల్లా అధ్యక్షులుగా కొట్యాడ శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ ఫీర్ సాహెబ్, సెక్రటరీగా చిట్టూరి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీగాబి సతీష్, ట్రెజరర్‌గా ఎస్ఎన్‌మాధవరావు, రైతు సభ్యులుగా కృష్ణమూర్తి, కొణతాల గోపి, రమేష్, కోరాడ రమణ, ట్రేడర్స్ సభ్యులుగా సుబ్బారావు, సుభాన్, సుధా శ్రీను, లతా శ్రీను, సత్యనారాయణలను ఎన్నుకున్నారు. సీనియర్ ఫార్మసీ సిఇఒ మేకా నాగేశ్వరరావు, అశోక్ రెడ్డి

అన్నదాతల కష్టాన్ని గౌరవించాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రపంచంలోని ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న అన్నదాత శ్రమను, విలువను గుర్తించి, వారిని గౌరవించాలని మిషన్ కర్షక దేవోభవ చైర్మన్ ఆడారి కిషోర్ కుమార్ కోరారు. మిషన్ కర్షక దేవోభవ ప్రచార కార్యక్రమంలో భాగంగా 21వ రోజు శుక్రవారం విశాఖ నగరంలో ఎలియోస్ టెక్నాలజీస్ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఆహారాన్ని తినేముందు వాటిని పండించి ఇస్తున్న రైతులకు ధన్యవాదాలు తెలపాలన్నారు.

కూరగాయలు, ఇతర పంటలు కొనే సమయంలో బేరసారాలు ఆడొద్దని హితవు పలికారు. ఆర్‌టిసి బస్సుల్లో రైతులకు ప్రత్యేక సీటు కేటాయించాలన్నారు. రైతుల కష్టం, వారి సంక్షేమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మిషన్ కర్షకదేవోభవ ప్రాజెక్టు ద్వారా ప్రజల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సింహాద్రి అప్పన్న ధ్వజస్తంభానికి బంగారు తాపడం

ప్రజాశక్తి సింహాచలం: సింహాచల దేవస్థానంలో ధ్వజస్తంభానికి స్వర్ణతాపడం పనులను ఇఒ వి త్రినాధరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రూ. 1.80కోట్లతో ధ్వజస్తంభంపై ప్రస్తుతం ఉన్న రాగి రేకుపై బంగారు రేకు తాపడం చేయనున్నారు దీనికోసం ఒక కిలో 600 గ్రాముల బంగారం అవసరం కాగా, ప్రముఖ బంగారు వస్త్ర వ్యాపారవేత్త, సిఎంఆర్ అధినేత మావూరి విరాళంగా సమర్పించారు. చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ ధ్వజస్తంభ తాపడం పనులు చేపడుతోంది. దేవాలయ శాఖ డిప్యూటీ కమిషనర్ సుజాత, ఆలయ పర్యవేక్షకులు భ్రమరాంబ, ఇఇ శ్రీనివాసరాజు, రాంబాబు ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు 48 అడుగుల ఎత్తున్న ధ్వజస్తంభంపై ప్రస్తుతమున్న రాగి రేకును కూలీలతో తొలగించారు నెల రోజుల్లో బంగారు తాపడం పనులు పూర్తిచేస్తామని కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి తెలిపారు.

అప్పన్న సన్నిధిలో నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-సింహాచలం: సింహాద్రి అప్పన్న సన్నిధిలో ధవళేశ్వరం శ్రీ రాధాకృష్ణ సంగీత నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో సాగుతున్న సంపూర్ణ భారతదేశ యాత్రలో భాగంగా లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో నృత్యప్రదర్శన నిర్వహించారు. ఆలయ ఎఇఒ భ్రమరాంబ, తదితరుల ఆహ్వానం మేరకు విచ్చేసిన కళాక్షేత్ర విద్యార్థులు వినాయక కేత్వం రామాయణ, భాగవతం ఘట్టాలను ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ జిబి నారాయణ పాల్గొన్నారు.

నిర్వాసిత కార్మికుల సమస్యల పరిష్కారానికి

అదానీ యాజమాన్యం దిగి రావాలి



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రజాశక్తి -గాజువాక : నిర్వాసిత కార్మికుల సమస్యల పరిష్కారానికి అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం దిగొచ్చి తగు చర్యలు చేపట్టాలని సిపిఐ గాజువాక కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ డిమాండ్‌ చేశారు. నిర్వాసిత కార్మికుల నిరవధిక దీక్షలు 46వ రోజుకు చేరిన సందర్భంగా శుక్రవారం దీక్ష శిబిరాన్ని సందర్శించారు. నిర్వాసిత కార్మికుల అభ్యున్నతికి కృషి చేయాల్సిన ఆదానీ యాజమాన్యం ఇలా వారిని రోడ్డున పడేసి ఇబ్బందులకు గురిచేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. దీక్షల్లో ఎఐటియుసి నాయకులు జి.ఆనంద్‌, పి. దుర్గారావు, పల్లెటి పోలయ్య పాల్గొన్నారు.

ప్రధాన రహదారుల విస్తరణకు చర్యలు

వార్డుల పర్యటనలో నగర మేయర్‌ హరివెంకటకుమారి, కమిషనర్‌ సాయికాంత్‌ వర్మ

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవలో ప్రధాన రహదారుల విస్తరణకు చర్యలు చేపట్టనున్నట్లు నగర మేయర్‌ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్‌ సిఎం సాయికాంత్‌ వర్మ అన్నారు. శుక్రవారం 11వ వార్డు ఆరిలోవ, పార్వతీనగర్‌, బాలాజీనగర్‌, తోటగరువు కూడలి, రవీంద్రనగర్‌, పాత డెయిరీఫారం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. సాయిబాబా మందిరం నుంచి అంబేద్కర్‌ విగ్రహం వరకు, అంబేద్కర్‌ విగ్రహం నుంచి పెదగదిలి జంక్షన్‌ వరకు, తోటగరువు నుంచి రవీంద్రనగర్‌ కూడలి వరకు రోడ్డు విస్తరణ చేపట్టేందుకు ఆయా ప్రాంతాలను పరిశీలించారు. ఆరిలోవ ప్రధాన రహదారి, గ్రీన్‌బెల్ట్‌ ఏరియాలో ఆక్రమణలు తొలగించాలని, ఆరిలోవ ప్రధాన రహదారిలో గెడ్డలపై కల్వర్టులు, వంతెనల విస్తరణ పనులు చేపట్టాలని, వివేకానందనగర్‌ పార్కు ఆధునికీకరణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరిలోవ ప్రాంతంలో రోడ్డుకిరువైపులా ఉన్న ఆక్రమణలు, భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారి సునీతను ఆదేశించారు. పెదగదిలి ఫుట్‌పాత్‌ పనులు, భూగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజినీర్‌ శ్యాంసన్‌ రాజును ఆదేశించారు. పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్‌ నరేష్‌కుమార్‌, జెడిసి కనకమహలక్ష్మి, ఎఎంహెచ్‌ఒ కిషోర్‌, కార్యనిర్వాహక ఇంజినీరు మత్స్యరాజు పాల్గొన్నారు.



వార్డుల్లో రహదారులను పరిశీలిస్తున్న మేయర్‌, కమిషనర్‌

11,12 తేదీల్లో

విశాఖలో జైళ్ల శాఖ జాతీయ సదస్సు



జైళ్లశాఖ ఐజి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఆరిలోవ :వచ్చేనెల 11, 12 తేదీల్లో విశాఖ నగరంలో జైళ్ల శాఖ జాతీయ సదస్సు, వర్క్‌షాప్‌ నిర్వహించనున్నట్టు ఆ శాఖ ఐజి డాక్టర్‌ ఇండ్ల శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం విశాఖ సెంట్రల్‌ జైల్‌లో విలేకర్లతో మాట్లాడుతూ, ఆజాదీ కా అమృతోత్సవ్‌లో భాగంగా రాష్ట్ర జైళ్ల శాఖ, బ్యూరో ఆఫ్‌ పోలీస్‌ రీసెర్చ్‌ అండ్‌ డెవలెప్‌మెంట్‌ సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించనున్న జాతీయసదస్సుకు వివిధ రాష్ట్రాల జైళ్ల శాఖ ఐజిలు, డిజిలు సుమారు 100 మంది పాల్గొంటారన్నారు.. 2019లో విశాఖ నగరంలో మొదటి సదస్సు నిర్వహించారని, ఇపుడు రెండవ సదస్సు విశాఖ నగరంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో జైళ్లశాఖకు సంబంధించిన ఆరు ముఖ్యమైన విషయాలపైనా, వివిధ రాష్ట్రాల జైళ్ల శాఖలో విజయవంతంగా జరుగుతున్న అభివృద్ధి పనులు, టెక్నాలజీ ఇన్‌ కరక్షనల్‌ అడ్మినిస్ట్రేషన్‌, స్టేటస్‌ ఆఫ్‌ మెంటల్‌ హెల్త్‌ ఇన్‌ ప్రిజన్స్‌, ఖైదీల సంక్షేమం తదితర విషయాలపై చర్చిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు నోడల్‌ అధికారిగా ఎస్‌.రాహుల్‌ వ్యవహరిస్తారన్నారు.

వైసిపి 89వ వార్డు అధ్యక్షునిగా గోపి



ఐతంశెట్టి గోపాలకృష్ణ

ప్రజాశక్తి -గోపాలపట్నం: జివిఎంసి 89వ వార్డు వైసిపి అధ్యక్షుడిగా ఐతంశెట్టి గోపాలకృష్ణ (గోపి) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త వైవిసుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. స్థానిక కొత్తపాలెం గ్రామానికి చెందిన గోపి ఉన్నత విద్యను అభ్యసించారు. రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి. గోపి మామ అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్‌, గోపి తల్లి సత్యవతి, 66వ కార్పొరేటర్‌గా పనిచేశారు. తండ్రి కోటేశ్వరరావు కొత్తపాలెం కోఆపరేటివ్‌ బ్యాంక్‌ చైర్మన్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, ఇతర పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష



అధికారులతో సమీక్షిస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై శుక్రవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్‌ రాష్ట్ర చైర్మన్‌ కెకె రాజు సంబంధిత మూడో జోన్‌ జివిఎంసి టౌన్‌ ప్లానింగ్‌, ఇంజినీరింగ్‌ అధికారులు, కార్పొరేటర్లతో సమీక్షించారు. ముఖ్యంగా సీతమ్మధార నుంచి మురళీనగర్‌, మాధవధార మీదుగా మేరియట్‌ హోటల్‌ వరకు వెళ్లే గిరిప్రదక్షిణ రోడ్డు విస్తరణ పనులు, నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో రోడ్ల స్థితిపై చర్చించారు. అభివృద్ధి పనుల్లో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పనులు జరిగేలా చూడాలని సూచించారు. సమీక్ష సమావేశంలో డిప్యూటీ మేయర్‌ కటుమూరి సతీష్‌, జివిఎంసి ఫ్లోర్‌లీడర్‌ బాణాల శ్రీనివాస రావు, స్టాండింగ్‌ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, చల్లా రజిని, మూడవ జోన్‌ ఎసిసి టి.శాస్త్రి, రఘునందరావు, ఇఇ శ్రీనివాసరావు, డిఇఇ భరణి, టిపిఒ శ్రీలక్ష్మి కార్పొరేటర్లు సాడి పద్మారెడ్డి, సారిపిల్లి గోవింద, ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, పి.ఉషశ్రీ, వి.ప్రసాద్‌,రెయ్యి వెంకటరమణ, కెవిఎస్‌ శశికళ, మహిళా విభాగం జోనల్‌ ఇంచార్జ్‌ పీలా వెంకటలక్ష్మి, వార్డు అధ్యక్షులు నీలి రవి, పైడి రమణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్‌ రాష్ట్ర చైర్మన్‌ కెకె రాజు శుక్రవారం గ్రీవెన్స్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పలువురు కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను నేరుగా కెకె.రాజుకు విన్నవించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు, దరఖాస్తులు స్వీకరించిన కెకె.రాజు, కొన్ని సమస్యలపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగతా సమస్యలను సంబంధిత అధికారులకు రిఫర్‌ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌

ప్రజాశక్తి -పెందుర్తి : నియోజకవర్గ పరిధిలోని 93, 94, 95,97 వార్డుల్లో రూ.1.76 కోట్లతో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం చేపడుతోందన్నారు. గ్రామాల్లో రోడ్లతోపాటు నాడునేడు నిధులతో పాఠశాలలు, ఆర్‌బికెలు, సచివాయాలు, ఆరోగ్యకేంద్రాలు, సామాజిక భవనాలు వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపడుతున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంతోనే మళ్లీ ప్రజలను ఓట్లు అడిగేందుకు వెళతామన్నారు. కార్యక్రమంలో 95వ వార్డు కార్పొరేటర్‌ ముమ్మన దేముడు, పార్టీ వార్డు అధ్యక్షులు దాసరి అన్నపూర్ణ, ఆదిరెడ్డి మురళి, ఎం.మహేష్‌, చందు యాదవ్‌, బండి సత్తిబాబు, దాసరి సత్తిబాబు, తామర్ల నర్సింగ్‌, చిప్పల చందు, అద్దాల రామరాజు, దాడి నూకరాజు, వినోద్‌, సంపత్‌వర్మ, జోనల్‌ కమిషనర్‌, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఐలా కమిషనర్‌గా జయచంద్ర



జయచంద్ర

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక ఆటోనగర్‌ ఐలా కమిషనర్‌గా కె.జయచంద్ర శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో పనిచేసిన సూర్యనారాయణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో జయచంద్రను నియమించారు. విజయవాడలో ఎపిఐఐసి ఇంజినీరింగ్‌ విభాగంలో పనిచేస్తున్న జయచంద్రను గాజువాక ఆటోనగర్‌ ఐలా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు తీసుకున్నారు. జై చంద్ర ఏపీఐఐసీలో విజయవాడ విభాగంలో ఇంజనీరింగ్‌ విభాగంలో పనిచేసే గాజువాక ఆటోనగర్‌ ఐలా కు కమిషనర్‌ గా వచ్చారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని 16 పంచాయతీల్లో గతేడాది ఏప్రిల్‌ ఒకటి నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు చేపట్టిన రూ.5.22కోట్ల విలువైన 543 ఉపాధి హామీ పనులపై శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు.

స్థానిక మండల పరిషత్‌ కార్యాలయం వద్ద డ్వామా ఎపిడి రోజారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక తనిఖీల బృందాలు గ్రామాలవారీగా చేపట్టిన సోషల్‌ ఆడిట్‌ నివేదికలను డిఆర్‌పిలు సభలో వెల్లడించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్‌ అధికారి నిర్మలాదేవి, ఎంపిడిఒ పి వెంకటరమణ, ఇఒపిఆర్‌డి జి అప్పలరాజు, ఎపిఒ జి.వి.గౌరి, సామాజిక తనిఖీ బృందం స్టేట్‌ రిసోర్స్‌పర్సన్‌ కె మన్మధరావు పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో టిఎస్‌ఎలు, టెక్నికల్‌ అసిస్టెంట్లు, ఫీల్డ్‌



ఓపెన్‌ ఫోరంలో మాట్లాడుతున్న డ్వామా ఎపిడి రోజారాణి

క్రికెట్‌ విజేతలకు నగదు బహుమతులు



ట్రోఫీ, నగదు బహుమతి అందజేస్తున్న నరసింగరావు

ప్రజాశక్తి -గాజువాక: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వుడాకాలనీ ఆదర్శ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి వింద్‌బాల్‌ క్రికెట్‌ పోటీల్లో విజేతలకు సాహితీ కంప్యూటర్స్‌ అధినేత కరణంరెడ్డి నరసింగరావు నగదు బహుమతులను అందజేశారు. శుక్రవారం పాతకర్నవానిపాలెంలోని కెఎన్‌ఆర్‌ కార్యాలయంలో క్రికెట్‌ విజేతల అభినందన సభ జరిగింది. జిల్లాస్థాయిలో 55జట్లు పాల్గొన్న ఈ టోర్నీ విజేత వెంపల్‌నగర్‌ జట్టుకు రూ.20వేలు నగదు, ట్రోఫీ, రన్నరప్‌ సీతానగరం జట్టుకు రూ.12వేలు, మూడోస్థానంలో నిలిచిన గొంతినవానిపాలెం జట్టుకు రూ. 8వేలు నగదు, ట్రోఫీలను అందజేశారు కార్యక్రమంలో మజ్జి జగదీష్‌, సురేష్‌ రెడ్డి, నీలాపు దినేష్‌ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై

నేడు ఫ్యాప్టో నిరసన

ప్రజాశక్తి - ఆరిలోవ: విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలపై శనివారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) నిర్వహించనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం డిఇఒ కార్యాలయం వద్ద విలేకర్లతో మాట్లాడుతూ, బదిలీలు, ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులకు రెండు నెలల వేతన బకాయి చెల్లించాలని, పాఠశాల విద్యారంగాన్ని అతలాకుతలం చేస్తున్న జిఒ117ను రద్దు చేయాలని, పాత పెన్షన్‌ విధానాన్ని పునరుద్ధరించాలని ఈ నిరసన చేపడుతున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఫ్యాప్టో నాయకులు సిహెచ్‌.వెంకటేశ్వర్లు, దాసరి నాగేశ్వరరావు, కొటాన శ్రీను, పైలా దేముడుబాబు, ఎ.ధర్మేంద్రరెడ్డి, ప్రకాష్‌ బాబు, టి.రామకృష్ణారావు పాల్గొన్నారు.

టాటా మోటార్స్‌ సర్వీస్‌ సెంటర్‌ ప్రారంభం



సర్వీసు సెంటర్‌ ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని వేములవలస, భీమిలి క్రాస్‌ రోడ్‌ వద్ద జెఎస్‌పి ఇండస్ట్రియల్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ నూతనంగా టాటా మోటార్స్‌ సర్వీసింగ్‌ సెంటర్‌ను ప్రారంభించారు విజయనగరం విశాఖపట్నం చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో సర్వీస్‌ కొరకు నూతన టెక్నాలజీతో కస్టమర్లకు సేవలు అందిస్తున్నామని డైరెక్టర్‌ సత్యనారాయణ తెలిపారు. నాలుగు నెలల క్రితం విశాఖలో ఒక బ్రాంచ్‌ను ప్రారంభించామని, ఇపుడు వేములవలసలో మరో బ్రాంచిని ప్రారంభిస్తున్నట్లు సత్యనారాయణ తెలిపారు. దీన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో టాటా మోటార్స్‌ సిఎక్స్‌ఎం దారకేష్‌, విశాఖపట్నం సేల్స్‌ జిఎం సాయి, సర్వీస్‌ జిఎం పఠాన్‌, జ్యోతి సుధాన్‌, పంతం గురవయ్య ,పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాహనాన్ని ఢీకొన్న బ్రాండిక్స్ బస్సు

- పలువురు మహిళా కార్మికులకు గాయాలు
- క్షతగాత్రులకు సిఐటియు నేతల పరామర్శ

ప్రజాశక్తి- కశింకోట
మండలంలోని బయ్యవరం సాగర్ సిమెంట్ కంపెనీ వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున బ్రాండిక్స్ కంపెనీ బస్సు ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు గాయపడ్డారు. బస్సులో ప్రయాణిస్తున్న కార్మికుల కథనం ప్రకారం... అచ్యుతాపురం బ్రాండిక్స్ కంపెనీలో పని చేసే కార్మికులను మాకవరపాలెం మండలం నుంచి కంపెనీకి శుక్రవారం వేకువజామున 4 గంటల సమయంలో బ్రాండిక్స్ కంపెనీ బస్సులో తీసుకెళుతున్నారు. బస్సు కశింకోట మండలం తాళ్లపాలెం వద్దకు వచ్చేసరికి డ్రైవర్ నిద్రమత్తులో ఊగడంతో మహిళా కార్మికులు డ్రైవర్‌ను ముఖం కడుక్కోమని చెప్పారు. ఇంతలోనే బయ్యవరం సాగర్ సిమెంట్ కంపెనీ వద్దకు వచ్చే సరికి ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని బ్రాండిక్స్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు మహిళా కార్మికులు గాయపడగా, వారిని అనకాపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు. బాధిత వాహనదారుడు, బ్రాండిక్స్ బస్సు యాజమాన్యం అవగాహనకు వచ్చి పరిష్కారం చేసుకున్నట్లు తెలిసింది.


ఆసుపత్రిలో క్షతగాత్రలను పరామర్శిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి


అనకాపల్లి : బ్రాండిక్స్ బస్సు ప్రమాదంలో గాయపడి అనకాపల్లిలోని ఉష ప్రైమ్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళా కార్మికులను సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ శుక్రవారం పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రమాదంలో కార్మికులు కె.లక్ష్మి, కె.దేవి, రమాదేవి, బి.లక్ష్మి, కె.ధనలక్ష్మి, కె.కనకమహాలక్ష్మి చికిత్స పొందుతుంగా, కె.దేవి పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలిపారు. బ్రాండిక్స్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయని, డ్రైవర్లకు తగినంత విశ్రాంతి లేకపోవడం, అతి వేగం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రమాదాలు అరికట్టేందుకు బ్రాండిక్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు.

కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి

అచ్యుతాపురం : బ్రాండిక్స్ బస్సు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము డిమాండ్ చేశారు. అచ్యుతాపురం స్టార్ జన్ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కార్మికులను శుక్రవారం రాము, సిఐటియు మండల కార్యదర్శి కె.సోమునాయుడు పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని, గాయాలు మానేవరకు వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

ఎఐటియుసి, బిఎస్‌పి, ఆప్ నాయకుల పరామర్శ

అనకాపల్లి : బ్రాండిక్స్ బస్సు ప్రమాద క్షతగాత్రులను అనకాపల్లి ఉష ప్రైమ్ ఆసుపత్రిలో ఏఐటీయూసీ, బిఎస్‌పి, ఆమ్ ఆద్మీ, సీపీఐ నాయకులు పరామర్శించారు. కార్యక్రమంలో ఆయా సంఘాలు, పార్టీల నాయకులు కోన లక్ష్మణ, సూదికొండ మాణిక్యాలరావు, కొణతాల హరినాథ్ బాబు, వైఎన్.భద్రం ఉన్నారు.


వైవి.సుబ్బారావుకి పుష్పగుచ్ఛం ఇస్తున్న దిలీప్‌కుమార్

వైవి.సుబ్బారెడ్డిని కలిసిన దిలీప్‌కుమార్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌ల్యాండ్ వాటర్ బోర్డ్ (ఏపీఐడబ్ల్యూఏ) ఛైర్మన్‌గా నియమితులైన దంతులూరి దిలీప్ కుమార్ శుక్రవారం హైదరాబాద్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన దిలీప్ కుమార్‌ను అభినందించారు.

గంగవరం పోర్టు కార్మికులపై లాఠీఛార్జి హేయం : సిఐటియు

ప్రజాశక్తి - పరవాడ : జీతాలు పెంచాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గంగవరం పోర్టు ఎంప్లాయిస్ యూనియన్, అఖిలపక్ష కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యాన వేలాది మందితో నిర్వహించిన చలో అదాని గంగవరం పోర్టు కార్యక్రమంలో కార్మికులపై పోలీసుల లాఠీఛార్జిని సిఐటియు అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కార్మికుల ఆందోళన సందర్భంగా ఇనుప కంచెలు వేసి అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. 29 మంది కార్మికులను విధుల నుండి తొలగించడం చట్ట విరుద్ధమన్నారు. అదాని గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికుల కష్టంతో గతేడాది రూ.200 కోట్ల టర్నోవర్‌లో రూ.700 కోట్లు నికర లాభాలు అర్జించిందని, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరితే నిర్బంధాన్ని ప్రయోగించడం దుర్మార్గమన్నారు. వేతనాలు పెంచాలని, తొలగించిన 29 మందిని విధుల్లోకి తీసుకోవాలని కోరారు. గంగవరం పోర్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, లేదంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు నిర్వహణ బాధ్యతను అప్పగించాలని డిమాండ్ చేశారు.

నూకాంబిక ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయ మండపంలో ఉచిత విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ప్రారంభం కావడం మొదటి శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో బండారి ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సాగు ఖర్చు తగ్గించుకుంటే లాభసాటి

ప్రజాశక్తి - యలమంచిలి : ఆధునిక వ్యవసాయంలో వరి లాభసాటి పంటగా మారాలంటే రైతులు ఖర్చు తగ్గించుకొనే కొన్ని మార్గాలు చేపట్టాల్సిన అవసరం ఉందని వ్యవసాయ శాఖ యలమంచిలి డివిజనల్ ఏడి రవి ప్రకాష్ సూచించారు. మండలంలోని తురంగలపాలెంలో శుక్రవారం యంత్రం ద్వారా వరినాట్లు వేసే కార్యక్రమం చేపట్టారు. ఇందులో పాల్గొన్న రవి ప్రకాష్ మాట్లాడుతూ వరి సాగు విధానంలో ముందుగా ట్రేలో బురద పోసి అందులో విత్తనాలు నాటాలని, 25 రోజుల తరువాత నాట్లు యంత్రం మీద ట్రే లోని నారును షీట్ మీదకు చేర్చి దమ్ము చేసిపెట్టుకున్న క్షేత్రంలో యంత్రం ద్వారా తూర్పు పడమరగా నాట్లు వేసుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల నారు మడి ఖర్చు తగ్గడమే కాకుండా మొక్కలు సమాన దూరంలో పడడం మూలంగా మొక్క పిలకలు సాధారణ పరిస్థితిలో కంటే ఎక్కువగా ఏపుగా పెరుగుతాయని సూచించారు. రైతు అంకిరెడ్డి నరసింహారావు పొలంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులు చిరంజీవి, మంగమ్మ, ఏఇఓ దేముడు, నూకరాజు, స్వాతి, అరుణ పాల్గొన్నారు.


యంత్రం ద్వారా వరినాట్లు వేస్తున్న దృశ్యం


లక్ష్మికి అభినందనలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే, టిడిపి నేతలు

సర్పంచ్ లక్ష్మి పదవీ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సుంకర లక్ష్మి శుక్రవారం పదవీ బాధ్యతను స్వీకరించారు. ఈ సందర్భంగా చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు తదితరులు సర్పంచ్ లక్ష్మిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో కీలకంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, డొంకన అప్పలనాయుడు పాల్గొన్నారు.

నేడు సుజల స్రవంతిపై సదస్సు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రాన్ని కాపాడండి, దేశాన్ని రక్షించండి అనే నినాదంతో సిపిఐ ఈ నెల 17 నుండి సెప్టెంబరు 8వ తేదీ వరకు తలపెట్టిన బస్సు యాత్ర 19న అనకాపల్లి చేరుకుంటున్న సందర్భంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ 19న ఉదయం 10 గంటలకు న్యూ కాలనీలోని రోటరీ కళ్యాణ మండపంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సదస్సులో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు జెవి.సత్యనారాయణమూర్తి, ముప్పాల నాగేశ్వరరావు, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు రాజాన దొరబాబు, కె.సన్యాసిరావు పాల్గొన్నారు.

బి.కింతాడలో పశువుల పాక దగ్ధం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో తాడికొండ అప్పారావు చెందిన పశువుల పాక విద్యుత్ షార్ట్ సెర్క్యూట్ వల్ల దగ్ధమైంది. ఈ ప్రమాదంలో తీవ్ర నష్టం జరిగినట్లు ఆ రైతు బోరున విలపించాడు. ఈ పశువుల పాకలో ధాన్యంతో పాటు, పది యూరియా బస్తాలు కాలిపోయాయని వీఆర్వో ఝాన్సీకి తెలిపాడు. సంఘటన స్థలాన్ని స్థానిక టిడిపి నాయకులు కె.కాసుబాబు, కొమర బాబురావు, కడియం నాగేశ్వరరావు పరిశీలించి, బాధ్యత రైతును ఓదార్చారు.

పునరుద్ధరించిన హాస్టల్ భవనాలు ప్రారంభం

ప్రజాశక్తి- పరవాడ : పునరుద్ధరణ చేసిన మండలంలోని తానాం బిసి సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం, పరవాడ ఎస్సీ బాలికల వసతి గృహం భవనాలను కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి శుక్రవారం ప్రారంభించారు. ఫార్మాసిటీలోని అరబిందో ఫార్మా లిమిటెడ్ అనుబంధ సంస్థ ముజియం ఫార్మా స్పెషాలిటీస్ లిమిటెడ్ వారి సిఎస్ఆర్ నిధులతో ఈ హాస్టళ్ల భవనాలను పునరుద్ధరించారు. ఒక్కో హాస్టల్ భవనానికి రూ.25 లక్షల చొప్పున రెండింటికి రూ.50 లక్షలు ఖర్చు చేశారు. హాస్టల్ భవనాల పునరుద్ధరణకు నిధులిచ్చిన అరబిందో ఫార్మా కంపెనీ ఎమ్‌డి నిత్యానందరెడ్డికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఇలాంటి కార్యక్రమాలు అనేకం చేస్తామని నిత్యానందరెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమచంద్రరావు, ఎంఇఒ, హాస్టల్ వార్డెన్లు, అరబిందో ఫార్మా లిమిటెడ్ సిబ్బంది పాల్గొన్నారు.


హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ రవి పఠాన్‌శెట్టి

మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం




మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-అనకాపల్లి : విధి నిర్వహణలో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ శుక్రవారం ఆర్థిక సాయం అందించారు. సబ్బవరం పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డుగా విధులు నిర్వహించిన సబ్బవరపు కుమారస్వామి ఈ ఏడాది జూన్ 12న విధి నిర్వహణలో మృతి చెందారు. ఆయనకు భార్య హైమ, కుమారులు పునీత్, మోక్షిత్ ఉన్నారు. వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయపడాలనే ఉద్దేశంతో ఎస్‌హెచ్‌ఓ పి.రంగనాథం, ఎస్సైలు సురేష్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సిబ్బంది, మహిళా సంరక్షణ కార్యదర్శులు వారి సొంత నిధులు ద్వారా రూ.2 లక్షలు సేకరించి జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ చేతుల మీదుగా హోంగార్డు భార్య ఎస్.హైమాకు ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున రావలసిన అన్ని బెనిఫిట్స్‌ను త్వరగా అందేటట్లు చేస్తామన్నారు. ఆమెకు హోంగార్డు ఉద్యోగం కల్పించేందుకు పై అధికారులకు పంపించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, అధిరాజ్ సింగ్ రాణా, డీఎస్పీ కెవి.సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్ ఎస్.లక్ష్మణ్ మూర్తి, పి.రంగనాథం, ఎం.సతీష్ పాల్గొన్నారు.

యోగా పోటీల్లో సెయింట్ జాన్స్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -కశింకోట : బెంగళూరు శివజ్యోతి యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన 7వ జాతీయ స్థాయిలో యోగా పోటీల్లో సెయింట్ జాన్స్ పాఠశాలకు చెందిన రెండవ తరగతి విద్యార్థిని దివ్యజ్ఞ ప్రతిభ కనబర్చింది. 8వ కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా దివ్యజ్ఞని శుక్రవారం స్కూల్ ప్రిన్సిపాల్ రూపనంద, అకాడమీ ఇన్‌ఛార్జి చంద్ర మౌళి, ఉపాధ్యాయులు అభినందించారు.


చిన్నారి సాధించిన మెడల్ చూపుతున్న దృశ్యం



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

కన్వీనర్ల సేవలతో పార్టీ బలోపేతం

ప్రజాశక్తి- దేవరాపల్లి : కన్వీనర్ల క్షేత్రస్థాయి సేవలు పార్టీని మరింత బలోపేతం చేస్తాయని ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని తారువ గ్రామ వైఎస్ఆర్ ఆడిటోరియంలో శుక్రవారం మాడుగుల నియోజకవర్గ స్థాయి వైసిపి జెసిఎస్ నమోదు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి చేయడం వల్లే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల వద్దకు వెళ్తున్నామని చెప్పారు. వాలంటీర్లకు తోడుగా కన్వీనర్లను, గృహ సారధులను నియమించామని, వారు మరింత బాధ్యతగా పనిచేయాలన్నారు. పార్టీకి సేవలు అందించిన ప్రతి ఒక్కరికీ అధినేత న్యాయం చేస్తారని, అందులో భాగంగానే రూ.10 లక్షల బీమా సౌకర్యం కలగజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ పరిశీలకులు ఊరుకూటి అప్పారావు, నాలుగు మండలాల కన్వీనర్లు, మండలాల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

సర్వీసులు క్రమబద్ధీకరించాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : మినిమం టైం స్కేల్, ఒకేషనల్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంటిఎస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎంఎస్-ఎస్ వర్మ ఆధ్వర్యాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో 1993 నవంబరు 25 (యాక్ట్ టు ఆఫ్-94)వ తేదీకి ముందుగా నియమింపబడినప్పటికీ మినిమం టైమ్ స్కేల్ సిబ్బందిగానే కొనసాగుతున్నామని తెలిపారు. ఇటీవల ముఖ్యమంత్రి కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసుల క్రమబద్ధీకరణ అంశంలో మమ్మల్ని చేర్చకపోవడం అన్యాయమన్నారు. సర్వీసుల క్రమబద్ధీకరణకు అన్ని విధాలా తాము అర్హులమని పేర్కొన్నారు. గతంలో జీవో ఎంఎస్ నెంబర్ 212 (తేదీ 22-4-93, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్) ప్రకారం 1993 నవంబర్ 25 నాటికి ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తికాని కారణంగా నాడు తమ సర్వీసులను క్రమబద్ధీకరణ చేయలేదని తెలిపారు. ప్రతి పిఆర్‌సి కమిటీలు తాము సర్వీసుల క్రమబద్ధీకరణకు అర్హులమని నివేదికలు ఇచ్చాయని చెప్పారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణకు దగ్గరలో ఉన్న సుమారు 22 మంది మానసిక ఆందోళన, అభద్రతాభావంతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ సభ్యులు టి.అప్పలనాయుడు, డి కోటేశ్వరరావు ఉన్నారు.

ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితా సరిచేయాలి

ప్రజాశక్తి - యలమంచిలి : చనిపోయిన, గ్రామం, వార్డు విడిచి వెళ్లి పోయిన వారి వివరాలు ఇంటింటికి తిరిగి సేకరించి ఓటర్ లిస్టు తయారు చేయాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం తహశీల్దారు, మున్సిపల్ కార్యాలయాల్లో వినతి పత్రం అందజేశారు. పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి బూత్‌లెవెల్ అధికార్లకు సూచనలివ్వాలని కోరారు. లేని పక్షంలో బినామీ ఓటర్లు ఓట్లను దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనికి మున్సిపల్ కమిషనర్ వీరయ్య, డిప్యూటీ తహశీల్దార్ ఆచారి మాట్లాడుతూ ఓటర్ల లిస్టు తయారు చేసే బూత్ లెవెల్ ఆఫీసర్లకు సూచలిస్తామన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో ఆడారి ఆదిమూర్తి, బొద్దపు శ్రీనివాసరావు, ఎ.రమణబాబు తదితరులున్నారు.

ప్రమాద బీమా వారం రోజుల్లో చెల్లింపు

ప్రజాశక్తి-అనకాపల్లి : వైఎస్ఆర్ బీమాలో నమోదై మృతి చెందిన వారి కుటుంబాలకు వారం రోజుల్లో ప్రమాద బీమా రూ.5 లక్షలు చెల్లించడం జరుగుతుందని అనకాపల్లి జిల్లా డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.లక్ష్మీపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో 18 నుంచి 50 సంవత్సరాల వయసుగల కార్మికులు సహజ మృతికి లక్ష రూపాయలు, 18 నుంచి 70 సంవత్సరాల కార్మికులు మృతి చెందితే లేదా శాశ్వత అంగవైకల్యానికి గురైతే ఆయా కుటుంబాలకు ఐదు లక్షల బీమా పరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. బీమా నమోదు గ్రామ వార్డు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా జరుగుతుందన్నారు. సహజ మరణం, ప్రమాద మరణం జరిగిన వెంటనే వెల్ఫేర్ వెంటనే లాగిన్‌లో నమోదు చేయాలన్నారు. సహజ మరణం వారంలోగా, ప్రమాద మరణం 16 రోజుల్లోగా క్లెయిమ్ డాక్యుమెంట్లు అప్లోడ్ చేయాలని సూచించారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ జాప్యంపై సిపిఎం నిరసన

తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - యలమంచిలి
మండలంలోని కొక్కిరాపల్లి రైల్వేగేటు నెంబరు 475 వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి 14 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేసినా నేటికీ నిర్మాణం పూర్తి చేయకపోవడంపై సిపిఎం ఆధ్వర్యాన శుక్రవారం శిలాఫలకం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.35 కోట్లతో ప్రతిపాదనలు చేసి, 2009 ఫిబ్రవరి 2న అప్పటి రాష్ట్ర మంత్రి కొణతాల రామకృష్ణ శంకుస్థాపన చేశారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే యువి.రమణమూర్తిరాజు హయాంలో చేపట్టిన ఈ పనులు ప్రభుత్వాలు మారినా పూర్తి కావడం లేదన్నారు. కాంట్రాక్టర్ల మధ్య తలెత్తిన వివాదం కారణంగా పనులు ఆగిపోగా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఓవర్ బ్రిడ్జి పూర్తికాక అత్యవసర ఆరోగ్య సమస్యలపై వెళ్లే వారికి రైలు గేటు యమపాశం అవుతోందని వాపోయారు. కేవలం పాయకరావుపేట- విశాఖపట్నం మధ్య తిరిగే బస్సులు మాత్రమే యలమంచిలి బస్టాండ్‌కు వస్తున్నాయని, మిగిలిన బస్సులు జాతీయ రహదారి 16 గుండా వెళ్లిపోతున్నాయని తెలిపారు. దీంతో దాదాపు 30 గ్రామాల ప్రజలు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసులు లేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ, మండల పరిషత్ సమావేశాల్లో తీర్మానాలు చేసి ఆర్టీసీ అధికారులకు అందించగా రైల్వే గేటు బూచిగా చూపి బస్సుల్ని జాతీయ రహదారిపై మళ్లిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో పదికి మించి రైల్వే ఓవర్ బ్రిడ్జిలు, అందులోనూ ఇక్కడి కంటే ఆలస్యంగా ప్రారంభించినవి పూర్తయినట్లు చెప్పారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, డివిజన్ కార్యదర్శి రొంగలి రాము, నాయకులు ఎం.సత్యనారాయణ, గనిశెట్టి, కె.సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.



2009 నాటి శిలాఫలకం వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నేతలు

సచివాలయాల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

డివైఎఫ్ఐ జిల్లా నేతలు శివాజీ, రాజు



మాట్లాతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివాజీ

ప్రజాశక్తి-అనకాపల్లి
జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో వివిధ కేటగిరీలకు చెందిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డివైఎఫ్ఐ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు సిహెచ్.శివాజీ, ఉపాధ్యక్షులు అల్లు రాజు డిమాండ్ చేశారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ 2020 నుంచి సచివాలయాల్లో పోస్టులు భర్తీ చేయకపోవడంతో జిల్లాలో 522 గ్రామ, వార్డు సచివాలయాల్లో 800 పోస్టులు ఖాళీగా వున్నాయని పేర్కొన్నారు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిచ్చిన సచివాలయాల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడం విచారకరమన్నారు. గ్రూపు-1, గ్రూపు-2, డిఎస్సీ, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నిరుద్యోగులు సచివాలయ ఉద్యోగాల కోసం ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సచివాలయాల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి నియామకాలకు తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. జాప్యం చేస్తే నిరుద్యోగులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు పి.చలపతి పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న పంచాయతీ అధికారులు

పది రోజుల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-చోడవరం : పట్టణంలోని కోటివీధిలో మంచినీటి సమస్యను పది రోజుల్లో పరిష్కరిస్తామని పంచాయతీ ఈవో నారాయణరావు తెలిపారు. చోడవరంలో ఏర్పాటు చేసిన ఇంటింటి కుళాయిల నుండి నీరు పది రోజులుగా కోటవీధిలో రాకపోవడంతో మహిళలు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం పంచాయతీ ఈఓ నారాయణరావు కోటవీధిలో పర్యటించి ఎందుకు రావడం లేదో వాటర్ సప్లై సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. పది రోజుల్లో పైపులైన్లు మరమ్మతు చేయించి నీరు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వరలక్ష్మి, ముత్యాల నాయుడు, రమణమ్మ, లక్ష్మి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

80వ వార్డులో 'ఫ్రైడే-డ్రైడే'

ప్రజాశక్తి- అనకాపల్లి : జీవిఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 80 వార్డు సతకంపట్టు గౌరీ పరమేశ్వర గుడి వద్ద ఫ్రైడే - డ్రైడే ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన చక్రవర్తి మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా జ్వరాలు దోమల ద్వారా వస్తాయన్నారు. ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే దోమలు నివారణ కోసం మంచినీటి నిల్వలు లేకుండా ప్రతి శుక్రవారం మన ఇంట్లో ఉన్న పాత్రల్లో నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేసుకుని, రెండు గంటలు ఎండలో ఎండబెట్టి తర్వాత వాటర్ పట్టుకోవాలని సూచించారు. ఈ విధంగా చేస్తే డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి జ్వరాలు రాకుండా అరికట్టవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ రజని, మలేరియా ఇన్‌స్పెక్టర్ గణేష్, సచివాలయం సెక్రటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి
ఉపాధ్యాయ సమస్యలపై శనివారం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ గొంది చిన్నబ్బాయ్ తెలిపారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఫ్యాప్టో జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ నెలలో జరిగిన బదిలీల్లో చాలా మంది టీచర్లు ప్రిఫరెన్షియల్ క్యాటగిరీ/ పీహెచ్ క్యాటగిరిలను ఉపయోగించుకొని కొత్త స్థానాల్లో జాయినయ్యారని, ఇప్పుడు అలాంటి వారిని మూడు నెలలు గడవక ముందే వర్క్ అడ్జస్ట్ మెంట్ పేరుతో స్థాన చలనం చేయడం సబబు కాదని పేర్కొన్నారు. నేటి వరకు జీతాల సమస్య పరిష్కారం కాలేదని, అయినా పని సర్దుబాటు చేయడం దారుణమన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో సుమారుగా 1800 మంది ఉపాధ్యాయులకు జీతాలు అందలేదని, వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీతాలు చెల్లించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 117 ద్వారా 3, 4, 5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం వలన విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. ఈ జీవోలో సెక్షన్ల సంఖ్యను పెంచి, ఉపాధ్యాయుల సంఖ్యను తగ్గించడంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ వై.సుధాకర్ రావు, కో- ఛైర్మన్ కె.సాయి ప్రసాద్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్.సన్యాసి నాయుడు, సెక్రటరీ సిహెచ్.నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఆచంట రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ చిన్నబ్బాయ్

ఓటర్ వెరిఫికేషన్ సెప్టెంబర్ వరకు పొడిగించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని పాయకరావుపేట, నర్సీపట్నం, చోడవరం, మాడుగుల, యలమంచిలి, అనకాపల్లి, పెందుర్తి నియోజకవర్గాల్లో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం 50 శాతం మించి జరగనందున సెప్టెంబర్ నెల ఆఖరు వరకు సమయం పొడిగించాలని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈనెల 21తో సమగ్ర ఓటర్ వెరిఫికేషన్‌కు ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమయం ముగియనుందని, అయితే ఏ నియోజకవర్గంలో కూడా పూర్తి కాలేదని తెలిపారు. ఈ విధంగా వివిధ నియోజవర్గాల్లో మందకొడిగా వెరిఫికేషన్ జరుగుతున్నందున మరింత సమయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, పార్లమెంట్ కార్యదర్శి మళ్ల గణేష్, పార్లమెంటు ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్, బీసీ సెల్ నాయకులు బోడి వెంకటరావు పాల్గొన్నారు.

ఎస్ఐ కుమారస్వామికి సన్మానం

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన కె.కుమారస్వామిని శుక్రవారం మండలంలోని పలు గ్రామాల నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందిపూడి ఎంపిటిసి సీత వరలక్ష్మి సన్యాసినాయుడు, నీలకంఠాపురం సర్పంచ్ పడాల నాగభూషణం, ఆర్ శివరాంపురం మాజీ సర్పంచ్ బోయిన నారాయణమూర్తి, వైసిపి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి యన్నంశెట్టి రవికుమార్, పడాల కన్నంనాయుడు పాల్గొన్నారు.



ఎస్ఐ కుమారస్వామిని సత్కరిస్తున్న నాయకులు



మాట్లాడుతున్న టిడిపి నేతలు

ఓటర్ల జాబితా సవరణ ఏదీ? : టిడిపి

ప్రజాశక్తి-మాడుగుల:ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పూర్తిగా విఫలం అయ్యిందని మాడుగుల టిడిపి అధ్యక్షులు రంజిత్ వర్మ ఆరోపించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో టిడిపి నేతలతో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ, ఇప్పటికే ఈ కార్యక్రమం మొదలై 25 రోజులు కావస్తుందని, మరో మూడు రోజుల సమయం వుండగా ఇప్పటి వరకు మాడుగులలో బిఎల్ఒలు ఇంటింటికీ వెళ్లి ఎటువంటి సమాచారం సేకరించలేదన్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్,లెక్కల కాశి బాబు, సూర్యనారాయణ రాజు, సర్వారావు,నానాజీ,సూర్యజగన్నాధరావు, మణికంఠ, నాయుడు, రామచంద్రమూర్తి, పైడి నాయుడు, రాంబాబు, ఈశ్వరరావు పాల్గొన్నారు.

హెటిరో పైపులైన్‌పై పవన్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి -నక్కపల్లి :హెటిరో డ్రగ్స్ కంపెనీ కొత్తగా వేస్తున్న పైప్ లైన్ పై జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు ఫిర్యాదు చేసామని ఆ పార్టీ ప్రోగ్రాం కమిటీ మెంబర్, మత్స్యకార నాయకులు పిక్కి స్వామి శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. విశాఖలో దసపల్లా హోటల్లో జనవాణి కార్యక్రమంలో పవన్ కలిసి సమస్యను విన్నవించామన్నారు. పైపులైన్ కు వ్యతిరేకంగా 620 రోజుల నుండి మత్స్యకారులంతా పోరాటం చేస్తున్నా పరిష్కారానికి మార్గం చూపలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కంపెనీ వ్యర్థ జలాలు సముద్రం, ఉప్పుటేరు లోకి విడిచి పెట్టడంతో మత్స్య సంపద నశించి తామంతా ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గంలో వారాహి యాత్రకు వచ్చినపుడు తప్పనిసరిగా వస్తానని పవన్ హామీ ఇచ్చినట్లు పిక్కి స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు గోసల సోమేశ్వరరావు, వాసపల్లి నూకరాజు,చింతకల శ్రీను పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐ అప్పన్న

ఉప ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలో జరుగుతున్న ఉపఎన్నికల నేపథ్యంలో హద్దు మీరి ప్రవర్తిస్తే అరెస్టులు తప్పవని నక్కపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ జివిజి అప్పన్న హెచ్చరించారు. శుక్రవారం సాయంత్రం సర్పంచ్ ఉపఎన్నిక జరుగుతున్న కొరుప్రోలులో పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. అనంతరం వారికి పలు సూచనలు చేశారు. పోలింగ్ బూత్‌నకు రెండు వందల మీటర్ల లోపు ఎవరూ ఉండరాదన్నారు. పోటీలో నిలబడిన అభ్యర్థి, ఓటరు తప్ప ఇతరులు పోలింగ్ బూత్‌లోకి అనుమతించరాదన్నారు.

ఆలయాలు కిటకిట

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని శ్రావణమాసం తొలి శుక్రవారం పురస్కరించుకుని పలు గ్రామాల్లో వున్న అమ్మవారి ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆలయాల్లో వున్న అమ్మవారిని మహిళా భక్తులు దర్శించుకున్నారు. నక్కపల్లి వారపుసంత, ఉపమాక, బంగారమ్మపేట, గొడిచెర్ల గ్రామాల్లో వున్న అమ్మవారి ఆలయాల్లో భక్తులు పోటెత్తారు.ఉపమాక దుర్గాదేవి ఆలయంలో ఆలయ అర్చకులు మహేష్ పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

టిడిపితోనే యువతకు భవిష్యత్

మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి-గొలుగొండ:రాష్ట్ర భవిష్యత్, యువతరం అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలో శుక్రవారం గొలుగొండ మండలం ఏఎల్‌పురంలో మాజీ జెడ్పిటీసీ చిటికెల తారకవేణుగోపాల్ ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి జగన్ నెట్టివేశారన్నారు. యువత ఉద్యోగాల కోసం ఒక్క పరిశ్రమను తీసుకు రాలేదన్నారు. ఆరిలోవ అటవీ ప్రాంతంలో రోడ్డు విస్తరణ తాను అధికారంలో ఉన్నప్పుడే మంజూరు చేసి నిర్మించానని, మధ్యలో మూడున్నర కిలో మీటర్లు మాత్రమే సాంకేతిక లోపాల కారణంగా నిలిచి పోయిందన్నారు. ఆ లోపాన్ని సరి చేయడానికి వైసిపి ప్రభుత్వానికి నాలుగున్నర సంవత్సర కాలం పట్టిందని, చిన్న పాటి పని చేసినందుకే స్థానిక ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి ఉత్సవాలు చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.ఏఎల్‌పురం కేంద్రంగా జరిగిన ఈ సమావేశంలో వైసిపి పార్టీ నుంచి 113 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన ఎంపిటిసి రుత్తల శివరామకృష్ణ, స్కూల్ కమిటీ చైర్మన్ లక్ష్మణ, మాజీ సర్పంచ్‌లు కుందురి అప్పారావు, కుందురి దొంగబుల్లితో


పార్టీలోకి ఆహ్వానిస్తున్న అయ్యన్న

పాటు, కృష్ణదేవిపేటకు చెందిన పుట్టా సూర్యప్రకాష్, సిహెచ్.నాగాపురంకు చెందిన వారంతా వైసిపి నుంచి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తనయుడు, తెలుగు యువత అధ్యక్షులు చింతకాయల రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పెట్ల నారాయణమూర్తి నాయుడు, మాజీ ఎంపిటిసి చింతల నారాయణమూర్తినాయుడు, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు సుర్ల బాబ్జి, కొత్తమల్లవరం సర్పంచ్ రాంబాబు, గెడ్డం ఆనంద్, పలువురు సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-రోలుగుంట:మండలంలోని రొంగలిపాలెం గ్రామంలో శుక్రవారం లేగ దూడల ప్రదర్శనను జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ బి.ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మేలు జాతి పశు ఉత్పత్తి, లాభదాయక పశుపోషణ, లేగ దూడ పెంపకంలో శాస్త్రీయ శాస్త్రీయ విధానం, ఆధునిక యాజమాన్య పద్ధతులు పై అవగాహన కల్పించుటకు లేగదూడల ప్రదర్శన ఉపయోగపడుతుందన్నారు. పాడి రైతులందరూ ఆధునిక పశువిజ్ఞానాన్ని పెంపొందించుకొని తమ పశు పోషణను లాభదాయకంగా కొనసాగించాలని


మాట్లాడుతున్న ప్రసాదరావు

ఆకాం క్షించారు. పశుసంవర్ధకశాఖ కార్య నిర్వహణ అధికారి రామ్మోహన్ రావు మాట్లాడుతూ, కృత్రిమ గర్భధారణలో వస్తున్న ఆధునిక మార్పులను వివరించారు. ఈ ప్రదర్శనలో ముర్రా, హెచ్ఎఫ్, జెర్సీ, ఒంగోలు వంటి జాతులకు చెందిన 42 దూడలను ప్రదర్శనలో ఉంచారు. డాక్టర్ భాను బాబు, డాక్టర్ సంధ్యలతో కూడిన నిపుణుల బృందం అన్ని పెయ్య లను పరీక్షించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను నిర్ణయించి బహుమతులు అందించారు. స్థానిక గోపాలమిత్ర లోవ సత్తిబాబు సహకారంతో కుసర్లపూడి పశు వైద్యాధికారి పైల సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోలుగుంట పశువైద్యాధికారి నూకేశ్వరరావు, సచివాలయ పశుసంవర్ధక అసిస్టెంట్లు మహేష్, భవాని, మల్లేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

ఏపి రైతు సంఘం


ఎండిన వరి నారును పరిశీలిస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి-నక్కపల్లి:వర్షాలు లేక అన్నదాతలు నష్టపోయారని, ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు కోరారు. మండలంలోని పాటిమీద, వేంపాడు గ్రామాల్లో ఎండిన వరి ఆకును రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితులు నెల కొనడంతో వరి ఆకు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్ లో 54,584 హెక్టార్లలో వరి పంట సాగు చేయాల్సి ఉండగా, అదును దాటి పోతున్నా నేటికి కేవలం 11,302 హెక్టార్లలో మాత్రమే వరి ఉడుపులు అవ్వడం జరిగిందని, ఉమ్మడి విశాఖ జిల్లాలో కూడా ఎప్పుడూ ఇటువంటి పరిస్థితి నెల కొనలేదన్నారు. మండలంలో 5125 ఎకరాల్లో వరి సాగు చేయవలసి ఉండగా, ఇప్పటివరకు 500 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయని, అవి కూడా పలుచోట్ల నీరు లేక ఎండిపోతున్నాయని తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సత్యనారాయణలు, రైతులు రావి అప్పారావు, రావి గోవింద్, పెంటకోట చిన్నమ్మ లు, రావి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎపిఎంపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -కొత్తకోట:స్పందన ఫిర్యాదు పై తప్పుడు విచారణ రిపోర్టు ఇచ్చిన వెలుగు ఏరియా కోఆర్డినేటర్, ఏపీఎం తక్షణమే విధుల నుంచి తప్పించాలని రావికమతం మండల ఎంపీటీసీల ఫోరమ్ లీడర్ పూడి మరిడియ్య (దేవ) డిమాండ్ చేశారు.శుక్రవారం ఈ మేరకు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, కొత్తకోట గ్రామంలో వెలుగు డ్వాక్రా సంఘాలకు సంబంధించి వివో ఏ-2లో గ్రామానికి చెందిన ఎత్తుల లక్ష్మి విధులు నిర్వహిస్తూ స్థానిక పిహెచ్‌సిలో ఆశ వర్కర్ గా కూడా విధులు నిర్వహిస్తుందన్నారు. ఒకే వ్యక్తి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు చేయడంపై 2019లో తాను అభ్యంతరం వ్యక్తం చేయగా అప్పుడు వెలుగు ఏపీఎం సదరు లక్ష్మిని విధుల నుంచి తొలగించి మరో వివోఏ బొచ్చ వెంకటలక్ష్మికి అదనపు బాధ్యతలు అప్పగించినట్లు తనకు లిఖితపూర్వకంగా ఇచ్చారన్నారు. సదరు లక్ష్మి అప్పటినుంచి కొనసాగుతూనే సదరు వివోఏ డ్వాక్రా సంఘాలకు సంబంధించి బ్యాంకు లావాదేవీలు తీర్మానాలు చేసి అమలు చేస్తుందన్నారు. మరో మారు సదరు లక్ష్మిపై తేది గత జూలై నెల 24 న స్పందనలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని డి ఆర్ డి ఎ పిడిని జిల్లా కలెక్టర్ ఆదేశించారన్నారు. ఫిర్యాదు పై ఏరియా కోఆర్డినేటర్, మండల ఏపీఎం క్షేత్ర స్థాయి లో విచారణ చేయకుండా తనను ఫోన్‌లో సంప్రదించి డిఆర్‌డిఎ పిడికి తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆరోపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేయాలని మరిడియ్య డిమాండ్ చేశారు.


మాట్లాడుతున్న చైర్మన్ అమ్మాజి

ఎస్‌సి నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి -నక్కపల్లి:ఎస్సీ నియోజకవర్గాల పై ప్రత్యేక దృష్టి సారించి రానున్న ఎన్నికల్లో విజయకేతనం ఎగురు వేస్తామని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పేడపాటి అమ్మాజీ తెలిపారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయం వద్ద రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పార్టీ నేతలతో మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించి కార్పొరేషన్ ద్వారా ఎస్సీలకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేబాక పంచాయతీ సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, వైసిపి నాయకులు తళ్ల భార్గవ్, మనబాల తాతారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ఆవరణలో శ్రమదానం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని సిహెచ్.నాగాపురం పంచాయతీ పరిధిలో కుమారపురం పాఠశాల ఆవరణలో గ్రామస్తులు, పెద్దలు, యువత శ్రమదానంతో శుభ్రం చేశారు. పాఠశాల చుట్టు ఇనుప పైపులతో మెస్ పెట్టి గేట్లు ఏర్పాటు చేశారు. గ్రామస్తులు, పెద్దలు అందరూ కలిసి సుమారు రూ.60వేలు వెచ్చించారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధుని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలం జోగుంపేట ద్వారకానగరం గ్రామం వెనుక దారగెడ్డలో వృద్ధుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వీరు ఇచ్చిన సమాచారంతో ఎస్సై నారాయణరావు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ వృద్ధుడు నర్సీపట్నం మండలం సుబ్బారాయుడు పాలెం గ్రామానికి చెందిన నైదాన తాతలు(85)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. దీంతో కుమారుడు వచ్చి మృతదేహాన్ని గుర్తించడం జరిగింది. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు లో ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఉప ఎన్నికలకు సంబంధించి పంచాయతీ 1వ వార్డుకు 19న శనివారం ఎన్నిక నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆర్ఓ సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల సిబ్బంది శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్ఓ సత్యనారాయణ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని అందజేశారు. 1వ వార్డుకు దాడిశెట్టి ఈశ్వరరావు, నాయుడు నానాజీ పోటీలో ఉన్నారు. మొత్తం ఓట్లు 317 కాగా, పురుషులు 156, స్త్రీలు 161 ఓటర్లు ఉన్నారు.


డ్రైయినేజీని పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

ఈ దారిన వెళ్లేదెలా..

- డ్రైయినేజీపై వేయని పలకలు

ప్రజాశక్తి-కోటవురట్ల:నాతవరం మండల కేంద్రంలో ఎస్సి కాలనీ వద్ద డ్రైనేజీ కాలువపై పూడికతీత నిమిత్తం కాలువపై పలకలు తొలగించి ఏడు నెలలు కావస్తున్నా పట్టించుకోక పోవడంపై సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారిన వెళ్లేదెలా అంటూ అధికారుల తీరుపై శుక్రవారం పత్రికా ముఖంగా ప్రశ్నించారు. సుమారు 7 నెలల క్రితం స్థానికులు కాలువలో పూడికతీత తొలగించాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు వాటిని తొలగించి నేటికీ వేయక పోవడం ఎంత వరకు సమంజసమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, కే నాగమణి, లోవ, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

22న గద్దర్ సంస్మరణ సభ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రజా సాంస్కృతిక యుద్ధనౌక, ప్రజా కళాకారుడు, అమరజీవి గద్దర్‌కు నివాళులర్పిస్తూ ఈ నెల 22న సాయంత్రం 5 గంటలకు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సంస్మరణ సభ నిర్వహిస్తున్నట్లు ప్రజానాట్యమండలి విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.చంటి, అధ్యక్షులు జి.రమణ, గౌరవాధ్యక్షులు దండు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు అరుణ్‌జీ, ఉపాధ్యక్షులు కె.సత్యనారాయణ, వై.అప్పారావు, సహాయ కార్యదర్శి ఎం.ఎల్లాజీ ఒక సంయుక్త ప్రకటనలో శుక్రవారం తెలిపారు. అన్ని తరగతుల వారిలో నిరంతరం తన పాటతో చైతన్యం నింపిన గద్దర్‌కు నివాళులర్పించడానికి నిర్వహిస్తున్న ఈ సభకు కవులు, కళాకారులు, రచయితలు, అభ్యుదయవాదులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మతాల మధ్య చిచ్చురేపుతున్న మణిపూర్ అకృత్యాలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మతాల మధ్య, కులాల మధ్య చిచ్చురేపి బిజెపి వంటి పార్టీలు రాజకీయ ప్రయోజనం పొందుతున్నాయని భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) అధ్యక్షులు కె.నర్సింగరావు అన్నారు. శుక్రవారం సింగ్ హోటల్ జంక్షన్ వద్ద భవన నిర్మాణ కార్మికులు మణిపూర్ మారణ హోమాన్ని ఖండిస్తూ సమావేశమయ్యారు. వారిని ఉద్దేశిస్తూ ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో చిన్ని, నాయుడు, పోలయ్య, ఈశ్వర్రావు, గోపాల్, సిఐటియు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి పాల్గొన్నారు.

ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 28 వినతులు

ప్రజాశక్తి - కలెక్టరేట్: ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ అన్నారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించి వారి నుంచి వినతులు అర్జీలు స్వీకరించారు. 28 వినతులు అందినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మహాత్మా మన్నించు!

ఒరిగిన గాంధీ విగ్రహం

పట్టించుకోని అధికారులు, సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మున్సిపాలిటీలోని బలిఘట్టం 17వ వార్డు సచివాలయం వద్ద మహాత్మునికి ఘోర అవమానం కలిగింది. మహాత్మా గాంధీ విగ్రహం వాలి పోయి ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యాడు. 2011 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే బోలెం ముత్యాల పాప ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాన్ని పంచాయతీ బోర్డు ఏర్పాటు చేసింది. ఈ పక్కనే సచివాలయం తో పాటు డివిజనల్ పంచాయతీ కార్యాలయం ఉంది. అయినా ఏ ఒక్క అధికారి పట్టించుకోక పోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. నిత్యం అనేక మంది నాయకులు, ప్రజాప్రతినిధులు డివిజనల్ పంచాయతీ కార్యాలయానికి, సచివాలయానికి వస్తూ పోతుంటారు. వీరు ఎవరికీ మహాత్ముడి విగ్రహం కనిపించ లేదా అని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి అధికారులు స్పందించి మహాత్ముని విగ్రహాన్ని సరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

గిరిజనుల రిలే దీక్షలు

ప్రజాశక్తి -కోటవురట్ల: గొట్టివాడ శివారు అనుకు గ్రామానికి రహదారి, పాఠశాల, మౌలిక వసతుల కల్పనకు గిరిజనులు చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి 43వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పలరాజు హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, సిపిఎం నాయకులు దేవిడ్‌రాజు, సూరిబాబు, రాజు, రఘు, కేశవరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తేలికపాటి వరి విత్తనాలు

జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు

ప్రజాశక్తి- నక్కపల్లి: ప్రత్యామ్నాయ తేలిక రకాలైన వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచుతాం అని జిల్లా వ్యవసాయ అధికారి బి.మోహన్ రావు తెలిపారు. మండలం లో శుక్రవారం దేవవరం, చిన రామ భద్రపురం,గొడిచెర్ల, ఉద్దండపరం గ్రామాల్లో వరి నారు మడులను క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఎండిన వరి ఆకును పరిశీలించారు.మండలంలో 5125 ఎకరాలు సాధారణ వరి సాగు వుండగా ఇప్పటి వరకు 500 ఎకరాలు వరకు వుడుపులు అయినట్టు తెలిపారు. 40 శాతం వర్షపాతం లోటు ఉండటం, నీటి వసతి లేక నారు మడులు బెట్టు పరిస్థితులు ఎదుర్కొని ఎండి పోతున్నాయన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులకు కావాల్సిన మధ్యస్థ రకాలు ఎం టి యు 1156, ఎం టి యు 1121, ఎన్ ఎల్ ఆర్ 34449 రకాల వరి విత్తనాలను అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందన్నారు. వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో ఖరీఫ్ సీజన్ సంబంధించి ఎండి పోయిన వరి పంటల నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని రైతులకు తెలియజేశారు. ప్రతి పంటను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో 653 పీఎం కిసాన్ రైతుల పట్టాలకు ఆధార్ అనుసంధానం కాలేదని ,వెంటనే అనుసంధానం చేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ సత్యనారాయణ, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహన్ రావు

మంచుకొండ వారి

శ్యామ్ జవేరి జ్యూయలర్స్‌లో ఆఫర్ల వెల్లువ

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ: విశాఖ నగరంలోని కురుపాం మార్కెట్లో బంగారు వ్యాపార రంగంలో 150 ఏళ్ల సేవలు అందించి అనంతరం సంపత్ వినాయక టెంపుల్ వద్ద తమ వ్యాపారాన్ని కొనసాగిస్తోన్న మంచుకొండ వారి శ్యామ్ జవేరి జ్యుయలర్స్ వారు తమ వార్షికోత్సవాన్ని, శ్రావణమాసాన్ని పురస్కరించుకుని బంగారు ఆభరణాలపై భారీ ఆఫర్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సంస్థ ఎమ్‌డి మౌళి 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ విశాఖ నగరంలోని వేల మంది ఖాతాదారుల ఆదరాభిమానాలు చూరగొంటూ నమ్మకం పునాదిగా బంగారు ఆభరణాల అమ్మకంలో దినదినాభివృద్ధి చెందుతు న్నామన్నారు. తమ సంస్థలో 18వ వార్షికోత్సవం, శ్రావణ మాసం సందర్భం గా సాధారణ బంగారు ఆభరణాలపై 8 శాతం తరుగును, స్టోన్, ప్రత్యేక ఆభరణాలపై గ్రాముకు రూ.300 తగ్గింపును అందిస్తున్నామని తెలిపారు.



అందరి సహకారంతో రోడ్డు విస్తరణ

ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: అందరి సహకారం తోనే పట్టణంలో రోడ్డు విస్తరణ చేపడుతున్నామని ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు విస్తరణ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పురపాలక సంఘంలో భవన యజమానులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి భవన యజమానులకు సందేహాలను వాటికి సంబంధించి వివరణ ఇచ్చారు. 90 అడుగుల విస్తరణకు ముందుకొచ్చిన 105 మంది వ్యాపారస్తులు అంగీకారం తెలపడంతో వారికి కతజ్ఞతలు తెలిపారు. రోడ్డు వెడల్పుకు అంగీకారం తెలపని కోర్టుకెళ్లిన వారి విషయంలో ల్యాండ్ అక్విజేషన్ ద్వారా వంద అడుగుల రోడ్డు విస్తరణ చేస్తామని వారికి నగదు రూపంలో చెల్లింపులు చేస్తామని తెలిపారు. బిల్డింగ్ నష్టాన్ని కూడా నగదు రూపంలో చెల్లించడానికి కమిషనర్ చర్యలు తీసుకుంటారన్నారు. అందరి సహకారంతో రోడ్డు విస్తరణ పనులు 21న తిరిగి ప్రారంభిస్తున్నామని తెలిపారు. నర్సీపట్నంలో రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగేందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రణాళికలు రూపొందించారు పురపాలక సంఘం సమావేశ మందిరంలో వ్యాపారస్తులతో ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ సిబ్బంది, భవన యజ మానులతో సమావేశమయ్యారు. వ్యాపారస్తుల సందేహాలను నివృత్తి చేశారు. 15 రోజుల్లోపు టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు అంగీకరించారు. పాత భవనాలను తొలగించి చేటప్పుడు పక్క భవనాలకు ఇబ్బంది కలగకుండా కట్టర్లను వినియోగించాలని తీర్మానించారు.కరెంట్ మీటర్లు మార్పు విషయంలో సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కనకారావు, మునిసిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆదిలక్ష్మి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆర్‌ఎంపి తిరుమలరావు మృతి



ప్రజాశక్తి- యస్.రాయవరం: పేదల వైద్యుడిగా పేరొందిన ఆర్ఎంపి పాలిక తిరుమల ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శుక్రవారం కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అడ్డరోడ్డులో ఆర్ఎంపి తిరుమలరావు ప్రాథమిక వైద్యం చేస్తూ పేదలకు సేవలందించేవారని పేర్కొన్నారు. గడచిన నలభై సంవత్సరాలు గా ఈ ప్రాంతంలో ఆయన తన వైద్య సేవలను అందించారని తెలిపారు. . ఆయన మండలస్థాయి ఆర్ఎంపిల సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. గత ఆరు నెలలుగా ఆయన అనారోగ్యం పాలవడంతో విశాఖలో చికిత్స పొందుతూ. మృతి చెందినట్లు ఆయన భార్య రాణి తెలిపారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న అరుణ్ చంద్ర

డిటిగా అరుణ్ చంద్ర

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట: మండల తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌గా అనకాపల్లి కలెక్టరేటులో పని చేస్తున్న అరుణ్ చంద్ర శుక్రవారం స్థానిక కార్యాలయంలో విధుల్లో చేరారు. గత కొంతకాలంగా తహసిల్దార్ కార్యాలయంలో సిబ్బంది కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డిటీ అరుణ్‌చంద్రకు పలువురు రెవెన్యూ కార్యదర్శిలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



తనిఖీలు చేపడుతున్న పోలీసులు

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి -కొత్తకోట: ట్రిబుల్ రైడింగ్, ఎటువంటి రికార్డులు లేని వాహనదారులపై కొత్తకోట పోలీసులు శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్డు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 15 మంది వాహనదారులపై వివిధ కేసులు నమోదు చేసినట్లు కొత్తకోట ఎఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రామకృష్ణ, బెన్నారావు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ ప్రకాష్ వార్షికోత్సవం

ప్రజాశక్తి -పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల 47వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలలో భాగంగా శ్రీ ప్రకాష్ విద్యా సంస్థలకు చెందిన తుని, పాయకరావుపేట, అన్నవరం, పెద్దాపురం, కాకినాడ, రాజమహేంద్రవరం పాఠశాలల విద్యార్థులకు జూనియర్ విభాగంలోనూ, శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల, డిగ్రీ విద్యార్థులకు సీనియర్ విభాగం లోనూ గాతా రహే మేరా దిల్ పేరిట పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల (ప్రిలిమ్స్)లో విద్యార్థులు ఆలపించిన గీతాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా హాజరైన ప్రముఖ గాయకులు సుప్రీమ్ శేఖర్, ప్రముఖ కీ బోర్డు ప్లేయర్ జి.రామారావు మాట్లాడుతూ, నేటి పోటీ ప్రపంచం లో కేవలం చదువులకు మాత్రమే ప్రాధాన్య మిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల కృషి అభినందనీయమని కొనియాడారు. 47 సంవత్సరాల ఈ విద్యా సంస్థల పయనంలో అనేకమంది మేధావులను, ఉన్నత అధికారులను ఈ సమాజానికి అందించిన విద్యా సంస్థల అధినేత సి.హెచ్.వి.కె. నరసింహారావు కృషి అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు పట్టుదలతో సాధన చేస్తే తాము అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరిన్ని అవకాశాలు వస్తున్నాయని, వాటిని వినియోగించుకోవడానికి కాలానుగుణంగా ప్రతిభా పాటవాలను మెరుగుపరచు కోవాలని సూచించారు. గెలుపు, ఓటమిలను పక్కన పెట్టి లక్ష్య సాధనకు కృషి చేయాలని తెలిపారు. విద్యా సంస్థల సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివి ఎస్ మూర్తి మాట్లాడుతూ, విద్యార్థులలో ఉన్న ఔత్సాహిక గాయనీ, గాయకులను వెలికి తీయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాటల పోటీల ఫైనల్స్‌కు హంగేరి దేశం నుండి ప్రముఖ పకావజ్ విద్వాంసులు, బలాజ్ విరాగ్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ యోగా గురువు వబ్బులరెడ్డి దుర్గా ప్రసాద్‌ని సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సీతారాణి, ఎ.పి పి.ఎస్. సి మెంబర్ సోనీ వుడ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



విజేతలైన విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం